

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 14 జూన్ 2024 11పేజీలు


# రక్తదానంతో... ప్రాణదానం



- ప్రతి ఒక్కరూ బాధ్యతగా రక్తదానం చేయాలి
- రక్తదానం చేయడంలో యువజనులు, స్వచ్ఛంద సంస్థల ముందంజ
- నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవం

2 లో

సూర్య మెట్‌పల్లి:-

రక్తదానం అనేది దాదాపు ప్రాణ దానం లాంటిది.. రోగ నివారణ గమ్యంగా పెట్టుకుని ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే పద్ధతిని రక్త దానం అంటారు. అన్ని దానాల్లోకెల్లా మిన్న రక్తదానం. ఎందుకంటే... ప్రాణాపాయస్థితిలో వున్న వ్యక్తికి రక్తం ఇచ్చి ప్రాణం కాపాడడమంటే...అంతకన్నా పరోపకారం ఏముంటుంది.. అన్నదానం, విద్యాదానం చేయాలన్నా ప్రాణమున్నంత వరకే మనిషికే చేస్తాం. అలాంటి ప్రాణాలనే నిలబెట్టే మహత్తర దానం రక్తదానం. రక్తదానం సేవ మాత్రమే కాదుప్రతి పౌరుడు. బాధ్యతగా భావించాలి. సమయానికి రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. అలాంటి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేస్తే మానవత్వమే మీకు పాదాభివందనం చేస్తుంది. కోరుట్ల నియోజకవర్గ వ్యాప్తంగా ఎంతో మంది రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల సభ్యులు రక్తదానాన్ని ప్రోత్సహిస్తున్నారు. నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా "సూర్య దిన పత్రిక" లో ప్రత్యేక కథనం.

# రోడ్డు అధ్వానం.. ప్రయాణం నరకం

సూర్య గంభీరావుపేట

- పూర్తిగా గుంతలతో ఏర్పడ్డ కొత్తపల్లి బీటీ రోడ్డు...
- అడుగడుగున గుంతలు వాహనదారులకు తిప్పలు...
- డబల్ రోడ్డులయ్యేనా ....!





2 లో

## కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న బండి సంజయ్ కుమార్



### సాదాసీదాగా బండి సంజయ్ "హెూం" బాధ్యతల స్వీకరణ

సూర్య కరీంనగర్ ప్రతినిధి

నార్త్ బ్లాక్ లో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ కుమార్ బాధ్యతలు తీసుకున్నారు.పదవీ బాధ్యతల కార్యక్రమానికి హాజరై వేద మంత్రోఖ్ఛరణలతో బండి సంజయ్ కు జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ ఆశీస్సులు (మిగతా 2లో)

## యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

- సిరిసిల్ల జాబ్ మేళాలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- పోలీసుల శాఖ ఆద్వర్యంలో నిర్వహణ
- హాజరైన కలెక్టర్ అనురాగ్ జయంతి,ఎస్పీ అఖిల్ మహాజన్.
- మెగా జాబ్ మేళాకు విశేష స్పందన,సుమారు 8000 మంది హాజరు

సూర్య రాజన్న సిరిసిల్ల

యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని కల్యాణి లక్ష్మి ఫంక్షన్ హాల్ లో గురువారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళకు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా (మిగతా 2లో)



## ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యుత్తమ విద్యా బోధన

సూర్య కరీంనగర్ ప్రతినిధి

- అమ్మ ఆదర్శ పాఠశాల పనులతో కొత్త రూపు
- విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

2 లో



# రక్తదానంతో.. ప్రాణదానం

**సూర్య మెట్‌పల్లి:-**

'రక్తదానం చేయండి.. ప్రపంచంలోని అందరి గుండెలు ఆగకుండా పరిగెత్తేలా చేయండి' అనే నినాదంతో ప్రతి ఏడాది ప్రపంచ రక్తదాతల దినోత్సవం నిర్వహిస్తున్నారు. అయితే 2005 మే లోనే అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం జరపాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ణయించింది. కాగా రక్తాన్ని ఏ, బీ, ఏబీ, ఓ పాజిటివ్, నెగెటివ్ గ్రూపుల ను కార్ల్ లాండ్ స్టీవర్ గుర్తించారు. ఆయన జన్మదినం జూన్ 14న ఉండడంతో అదే రోజున ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని నిర్వహి ంచాలని నిర్ణ యించారు. అప్పటి నుండి ప్రతి యేడు రక్తదాతల దినో త్సవాన్ని నిర్వహిస్తున్నారు.

**రక్త దానం చేయడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు...**

రక్తదానం చేయడం వల్ల కలిగే ఓ మంచి ఆరోగ్య ప్రయో జనాల్లో ఐరన్ నిల్వలు సమతుల్యం అవడం ఒకటి. అనేక పరిశోధనలు, అధ్య యనాల ప్రకారం చాలా మందిలో వారు తీసు కొనే ఆహారాన్ని బట్టే ఐరన్ నిల్వలు ఉంటాయి అని కనుగొన్నారు. కాబట్టి శరీరంలో ఇనుము స్థాయిని సమతుల్యం కోసం రక్తం దానం చేయడం చాలా మంచిది. రక్తంలో ఎక్కువగా ఐరన్ ఉంటే గుండెకు హాని చేస్తుంది. కార్డియో వాస్కులర్ వ్యాధులను నివారించేందుకు రక్తద ానం చేయడం మంచిది. రక్తం దానం చేయడం వల్ల మహిళల్లో రుతుస్రావం ద్వారా ఇనుము స్థాయిల్లో సమతుల్యత జరుగుతుంది. శరీరంలో ఐరన్ నిల్వల స్థాయి తగ్గడం వల్ల (తక్కువగా) ఉండటం వల్ల క్యాన్సర్ లక్షణాలను తగ్గిస్తుంది. రక్తదానం చేయడం వల్ల ప్రత్యేకంగా పెద్దపేగు, ఊపిరితిత్తులు, కాలేయం, గొంతు, క్యాన్సర్ రాకుండా అడ్డుకుంటుంది. ఒక మనిషి రక్త దానం చేసినప్పుడు, రక్త పరిమాణం సమతుల్యం చెంది రక్తపోటును నిరోధిస్తుంది. కాబట్టి ఒక ఆరోగ్యకర మైన గుండె, గుండె సంబంధిత వ్యాధులను నివారించ దానికి రక్తదానం చేయడం మంచిదే అని వైద్య నిపుణులు చెబుతున్నారు. శరీరంలోని రక్త కణాల్లో కొలెస్ట్రాల్ నిల్వ ఉంటుంది. ఎర్ర రక్తకణాల్లో చెడు, మంచి కొలెస్ట్రాల్ ఉంటుంది. కాబట్టి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి రక్తదానం చాలా ఉపయోగకరం. అంతే కాకుండా ఇంకా అనేక ఆరోగ్య ప్రయోజనాలు రక్తదానం చేయడం వల్ల మనం పొందవచ్చు.

**ఎవరు రక్తదానం చేయొచ్చు..**

18 నుంచి 60 ఏళ్ల లోపు వయస్సు, వ్యక్తి సగటు 45 కిలోల బరువు ఉండి, 12.5 గ్రా. హిమోగ్లోబిన్ కంటే ఎక్కువ ఉన్న వారెవరైనా రక్తదానం చేయవచ్చని వైద్య నిపుణులు వెల్లడిస్తున్నారు. హెచ్ఐవీ, సిఫిలిస్, హెపటైటిస్-బి, సీ, మలేరియా, క్యాన్సర్, హైబీపీ, క్షయ, మూర్ఛ, కరోనా పాజిటివ్ ఉన్న వారు రక్తదానం చేయొద్దు. పురుషులు ప్రతీ మూడు నెలలకు, మహిళలు ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయొచ్చు

**అత్యవసర సమయంలో రక్త దానానికి ముందుకు రావాలి**



**మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా, రక్తదాత**

ఎవరికైనా అత్యవసర సమయంలో రక్తం అవసరం ఉంటే రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి. ప్రాణాపాయ స్థితిలో రక్తదానం చేస్తే ఆపదలో ఉన్న వారిని కాపాడుకోవచ్చు. కష్టాల్లో ఉన్న వారిని కాపాడు కోవడం కనీస మనిషి ధర్మం. ఇది తెలుసుకుని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలి. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరు రక్త దానం చేసే విధంగా మేము రక్తదానం చేస్తూ అవగాహన కల్పిస్తున్నాము.

**రక్త దానంపై అవగాహన కలిగి ఉండాలి**



**ఉదయ్ కుమార్, రక్త సంధానకర్త మెట్‌పల్లి**

అత్యవసర సమయంలో రక్తదానం చేస్తే ఒక మనిషి ప్రాణాన్ని కాపాడిన వారము అవుతాము. రక్త దానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి.. ప్రస్తుత సమాజంలో ఎంతోమంది సకాలంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్న సందర్భాలు సైతం ఉన్నాయి. ఇలాంటి సంఘటనల పై ప్రతి ఒక్కరు స్పందించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేస్తే ఒక మనిషికి పునర్జన్మ ఇచ్చినట్లు అవుతుంది.

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న బండి సంజయ్ కుమార్

**(మొదటి పేజీ తరువాయి)**

అందించినారు.భద్రతా కారణాల రీత్యా కార్యకర్తల అట్టహాసం, నాయకుల సందడి లేకుండా అత్యంత నిరాడంబరంగా హోంశాఖ సహాయ మంత్రి బాధ్యతలు తీసుకున్నారు.బండి సంజయ్ కు పూల బొకే అందించి సహచర మంత్రి నిత్యానంద రాయ్ అభినందనలు తెలిపినారు.అంతకు ముందు తన అధికారిక నివాసంలో బండి సంజయ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు తెలంగాణ నుండి భారీగా తరలివచ్చిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పూలబొకేలు, శాలువాతో సత్కరించి స్వీట్లు అందించి శుభాకాంక్షలు తెలిపినారు.



## యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి)**

హాజరైయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి,ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ సహకారంతో 60కి పైగా కంపెనీలతో 1000 ఉద్యోగ అవకాశాలతో మెగా జాబ్ మేళ నిర్వహణకు కృషి చేసిన జిల్లా ఎస్పీ, పోలీస్ యంత్రాగాన్ని విప్ అభినందించారు. మెగా జాబ్ మేళాకు ముందుగా అన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్న సుమారు 8000 మంది యువత పెద్ద సంఖ్యలో మేళాకు తరలిరాగా, ఆరువైకి పైగా వివిధ కంపెనీలకు చెందిన హెచ్.ఆర్‌లు వచ్చి యువతకు సంబంధించి విద్యార్హతలను బట్టి ఇంటర్వ్యూలు నిర్వహించి సెలెక్ట్ అయినవారికీ తమ సంస్థల్లో పనిచేసే ందుకు నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాను డ్రగ్ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయా లని, యువత ఉద్యోగ అవకాశాలని అందిపుచ ్చకోవాలని,కష్టపడి పనిచేయాలనుకునే యువత కోసం ఉద్యోగ అవకాశాలు క్యూ కడుతాయని పేర్కొన్నారు. వారం రోజులపాటు పోలీస్ అధి కారులు, సిబ్బంది నిరుద్యోగులకు



అవగాహన సమావేశాలు నిర్వహించి, విజయవంతం చేశారని కొనియాడారు.శాంతి భద్రతలు కాకుండా యువ తకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నం పోలీస్ వారు చేయడం అభినందనీయమని వివరి ంచారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకు ంటుందని తెలిపారు. ఇప్పటికే 30 వేల నియామకాలు చేశామని వెల్లడించారు. ఇటీవల గ్రూప్ - 1 పరీక్ష నిర్వహించామని, త్వరలో మెగా డీ ఎస్ సి చేపట్టునున్నామని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా యువతకు వివిధ వృత్తుల్లో శిక్షణ ఇప్పించి సర్టిఫికెట్ అందించి స్థానికంగా, ఇతర దేశాల్లో ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంతున్నామని పేర్కొన్నారు. దుబాయ్ ప్రతినిధులతో పిలిపించి, అక్కడ కంపెనిలకు ఉప యోగ పడేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తా మని వివరించారు.

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ**

యువత కోసం జాబ్ మేళ నిర్వహించిన ఎస్పీ, పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. యువత తమకు అందిన అవకాశాలను అందిబు చ్చుకోని తమకు అనుకూలంగా మార్చుకోని ఉద్యో గాల్లో రాణించాలని,కష్టపడి పనిచేయడం అనేది ఒక అలవాటుగా మార్చుకోవడంతో పాటు, ఏ ప్రాంతంలో అయిన పనిచేసేందుకు సిద్ధపడి వుండాలన్నారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ యువతను సన్మార్గంలో నడిపించేం దుకు వివిధ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వెయ్యి కిలో మీటర్ల ప్రయాణం కూడా మొదటి అడుగుతోనే ప్రారంభం అవుతుందని, అలాగే యువత ఖాళీగా వుండకుండా తన విధ్యార్హతకు తగిన ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా, వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా యువత అనుకున్న లక్ష్యాలను సాధించడం సులవు తుందని, వచ్చిన అవకాశాలను అందిబుచ్చుకోని ముందుకు సాగిపోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్రచారి, మురళి కృష్ణ, సి.ఐ లు రఘుపతి, శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఆర్.ఐ లు యాదగిరి, రమేష్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ అనిల్ కూమార్, సిబ్బంది, వివిధ కంపెనీల హెచ్. ఆర్ లు నిరుద్యోగ నివారణ ఫండేషన్ సిబ్బంది యువత పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యుత్తమ విద్యా బోధన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యా బోధనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో ప్రభుత్వ పాఠశాలలకు కొత్త రూపు తీసుకువచ్చిందని తెలిపారు. గురువారం కరీంనగర్ లోని హౌసింగ్ బోర్డు కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తాగునీటి సదుపాయం, టాయిలెట్స్ నిర్మాణంతో పాటు వివిధ అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. అదేవిధంగా తరగతి గదుల్లో చేపట్టిన విద్యుత్ సరఫరాకు సంబంధించిన పనులను పరిశీలి ంచారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులకు స్కూలు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. విద్యార్థులతోనూ మాట్లాడారు. విద్యా బోధన ఎలా ఉంది.. మధ్యాహ్న భోజనం బాగుంటుందా.. అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చక్కగా పాఠాలు విని మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పనులు నాణ్యవంతంగా చేపట్టాలని, అదేవిధంగా 100% పూర్తి చేయాలని సూచించారు. పనులు నాణ్యతగా చేపడితే విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. పనులు పూర్తయిన చోట వెంటనే ఎంబీ రికార్డులు చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పెండింగ్లో పెట్టవద్దని పేర్కొన్నారు. జూలైలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బూట్లు అందించే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. విద్యాశాఖ అధికారులు ఈ అంశంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. దీంతో మంచి ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన సాగాలని, ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల హాజరు.. ఉపాధ్యాయుల వివరాలు.. అభివృద్ధి పను లకు సంబంధించిన ఎస్టిమేషన్ హెచ్ఎంను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు, ఎంఈఓ మధుసూదనా చారి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు అధ్వానం.. ప్రయాణం నరకం...

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం కొత్తపల్లి రోడ్డు అద్వానంగా ఉండడంతో ప్రజలు నరకం చూస్తున్నారు.ప్రధానంగా ఆర్ అండ్ బి రోడ్డు శిథిలం అవడంతో ప్రయాణికులు పడరాన్ని పాట్లు పడుతున్నారు. రహదారి ధ్వంసమై గోతులమయం కావడంతో చినుకు పడితే చెరువులను తలపిస్తుంది. రోడ్డుపై వెళ్లాలంటే ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్డు పొడవునా గుంతలు ఏర్పడి అద్వానంగా తయారైన అధికారులు ప్రజాప్రతినిధులు ఎవరు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. కొత్తపల్లి ఎల్లమ్మ నుండి శిలాజి నగర్ వరకు నాలుగు కిలోమీటర్ల మేర రోడ్డు వెడల్పు చేయాలని గతంలో పలుమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని, గతంలో యువకులు ధర్నాలు నిరసనలు దీక్షలు పాదయాత్రలు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దుబ్బాక నుండి కొత్తపల్లి మీదుగా ప్రతినిత్యం బస్సులు వాహనాలు కామారెడ్డికి వందల సంఖ్యలో వెళుతుంటాయి.ఏళ్ల తరబడి శిథిలావస్థలో ఉన్నప్పటికీ పాలకులు అధికారులు ఏమాత్రం పట్టించుకోవట్లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి డబల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ కోసం నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**-కొత్తపల్లి డబల్ రోడ్డుకోసం నిధులు మంజూరి చెయ్యాలి..**



సిరిసిల్ల నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో రోడ్లను బాగు చేశారు. కానీ మా కొత్తపల్లి రోడ్డు పూర్తిగా ఏళ్లనుండి అద్వానంగా గుంతలమయంగా ఉంది.యువకులు గ్రామస్తులు ఎన్ని ధర్నాలు పాదయాత్రలు చేసిన గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. రోడ్డుపై ప్రయాణం చేయాలంటే నరకం చూస్తున్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం డబల్ రోడ్డుకు నిధులు మంజూరు చేసి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలి.

**-బీనవేణి శ్రవణ్ యాదవ్,బీజేవైఎం జిల్లా నాయకుడు,కొత్తపల్లి..**

**-ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే పనులు ప్రారంభిస్తాం....**



కొత్తపల్లి డబల్ రోడ్డు సెంట్రల్ లైటింగ్ కొరకు గత ప్రభుత్వం ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది. ప్రభుత్వం మారడం, ఎన్నికల కోడ్ రావడం వలన పనులు ప్రారంభించలేదు. నాలుగు కిలోమీటర్ల రహదారిని డబల్ రోడ్డు గా మార్చడానికి సెంట్రల్ లైటింగ్ కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదించాం. ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే పనులను ప్రారంభిస్తాం.

**-సాయి, పంచాయతీరాజ్ ఏఈ...**

# చొప్పదండి ఎమ్మెల్యే వినూత్న కార్యక్రమం

**- బర్త్ డే రోజున వచ్చిన నోటు బుక్స్, పెన్నులు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి అందజేత**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పేద విద్యార్థులకు అండగా ఉండాలనే ఆలోచనతో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జూన్ 5వ తేదీన ఎమ్మెల్యే పుట్టినరోజు. ఈ సందర్భంగా తన దగ్గరకు వచ్చే వారికి శాలువాలు, బొకేలు, కేకులు తీసుకురావద్దని సూచించారు. పేద పిల్లలకు అవసరమైన నోట్ బుక్స్, పెన్నులు తీసుకురావాలని చెప్పారు. దీంతో ఎమ్మెల్యే అభిమానులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యేకు వేలాది రూపాయల విలువ గల నోటుబుక్స్, పెన్నులు బహుకరించారు. దీంతో వాటిని పేద విద్యార్థులకు అందజేయాలని సంకల్పించారు. ఈ మేరకు గురువారం సాయంత్రం వాటన్నింటినీ జిల్లా కలెక్టర్ ఛాంబర్ కు తీసుకొచ్చి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు విద్యాశాఖ అధికారులు నోటు బుక్స్, పెన్నులను అందించాలని సూచించారు. పాఠశాలల్లో ప్రభుత్వం మెరుగైన వసతుల కల్పన, అత్యుత్తమ విద్యా బోధనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పాఠశాలలకు మహర్దశ లభిస్తున్నదని తెలిపారు. విద్యార్థులు సౌకర్యాలను ఉపయోగించుకోవాలని కోరారు. అత్యుత్తమ ఫలితాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో డిఇఓ జనార్దన్ రావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని పంచాయితీ కార్యదర్శి

**- ఇబ్బందుల్లో గ్రామస్తులు...**

**సూర్య శంకరపట్నం**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి విధులకు సమయపాలన పాటించడం లేదని గ్రామ ప్రజలు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 11 గంటలైనా కార్యదర్శి కార్యాలయానికి రాకపోవడంతో పంచాయతీకి తాళం వేసి ఉండడం కొందరు గ్రామ ప్రజలు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను పట్టించుకోకుండా గ్రామంలో మిషన్ భగీరథ సర్వే నిర్వహించడం లేదని తన ఇష్టానుసారం విధులకు రావడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అవసర నిమిత్తం పంచాయతీకి వెళ్లిన కుర్చీ ఖాళీగా ఉండడంతో గ్రామ స్తులు కార్యదర్శి లేకపోవడంతో వెనుతిరిగి సమయపాలన పాటించని కార్యదర్శి ని అధికారులు తక్షణ చర్య తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు.

## పేద విద్యార్థులకు అండగా..

**- పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ పుస్తకాలు పంపిణి**

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి లో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట లో భాగంగా విద్యార్థులను పాఠశాలలో నమోదు అలాగే ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని విద్యార్థులను ఆరో తరగతిలో నమోదు చేయడం జరిగింది. బుక్స్ యూనిఫామ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు వసతుల గురించి అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని జిల్లా కలెక్టర్ విద్యార్థులను నమోదు చేయాలని ప్రత్యేక శ్రద్ధతో పాఠశాలలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నాదాని, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నదని మాట్లాడడం జరిగింది.. ఈ కార్యక్రమంలో %ఖుఙజూఎ% చెర్మన్స్ శ్యామల, జ్యోతి ప్రధానో ఉపాధ్యాయులు మోహన్ రావు, పార్థసారథి, పంచాయతీ సెక్రెటరీ దేవరకొండ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, మన ఊరు మనబడి పూర్వ విద్యార్థి రావుల శ్రీనివాస్ గౌడ్,మాజీ వార్డ్ మెంబర్ నార్ల అశోక్,ఉపాధ్యాయులు తిరుపతి గౌడ్, రామ్మోహన్, రాజయ్య, శివ కుమార్, సత్యనారాయణ, నరసింహస్వామి, హనుమంతరావు, మహిపాల్ రెడ్డి, శ్రీలక్ష్మి, అంగన్వాడీ టీచర్ అండాలు, సి ఏ మంజుల , విద్యార్థులు, తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు

## నేడు ప్యాక్స్ పెట్రోల్ పంపు ప్రారంభించనున్న ఎమ్మెల్యే

**సూర్య చొప్పదండి**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కన్స్యూమర్ పంప్ రిటైల్ ఔట్లెట్ గా మార్చిన నేపథ్యంలో పున ప్రారంభం చేయనున్నట్లు చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, సిఈఓ కళ్లెం తిరుపతి రెడ్డి తెలిపారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చేతుల మీదుగా గురువారం ప్రారంభోత్సవం జరుగుతుందని సభ్యులు తప్పకుండ హాజరై విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## వృద్ధురాలిని కాపాడిన అగ్నిమాపక దళ సిబ్బంది

**సూర్య చొప్పదండి**



ప్రమాదవశాత్తు బావిలో పడిన వృద్ధురాలిని చొప్పదండి అగ్ని మాపక దళ సిబ్బంది కాపాడి విధి నిర్వహణలో అంకిత భావాన్ని చాటు కున్నారు.చొప్పదండి పట్టణంలోని జ్యోతి నగర్ కు చెందిన పెంబాల భాగ్యమ్మ (60) ప్రమాదవశాత్తు జారి చేద బావిలో పడింది. 60 సంవత్సరాలు పైబడిన మహిళ కావడం తో కాపాడడం అంత సులువు కాదు. అయితే సమాచారం అందుకున్న చొప్పదండి అగ్నిమాపక సిబ్బంది తాళ్ల సహాయం తో బావిలో నుండి బయటకు తీసి భాగ్యమ్మ ను కాపాడారు.రిస్క్ చేసి వృద్ధురాలిని కాపాడిన అగ్ని మాపక సిబ్బందిని స్థానికులు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందనలు తెలిపారు.ఈ బృందంలో పాల్గొన్న జి. రవీందర్ ఐ ఎఫ్,కే. శ్రావణ్ కుమార్,కొదురుపాక సతీష్,వి .గంగేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి

**సూర్య చొప్పదండి**



కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి గా గురువారం పదవి భాద్యతలు చేపట్టిన సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ ఢిల్లీ లోని బండి సంజయ్ నివాసం లో కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రెండవసారి వరుసగా గెలుపొందిన బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రి వర్గంలో హెూం శాఖ సహాయ మంత్రిగా భాద్యతలు చేపట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఈ అవకాశం కల్పించిన మోడీ కి ధన్యవాదాలు తెలిపారు.మరోసారి చొప్పదండి నియోజకవర్గంలో మెజారిటీ ఇచ్చిన ప్రజలకు బండి సంజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలల బలపేతానికి కృషి

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య మల్యాల**



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు బడిబాట కార్యక్రమంలో భాగంగాగురువారం మల్యాల మండలం కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మి న్ భాష తోకలిసి విద్యార్థులకు పుస్తకాలు దుస్తులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలను కల్పిస్తున్నామని అన్నారు.జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ ప్రవేటు పాఠశాలల దిశగా ప్రభుత్వ పాఠశాలలను ఈ ప్రభుత్వం తీర్చిదిద్దుతుందన్నారు విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు దుస్తులను పంపిణీ చేస్తున్నమన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ అగంతపు రవళి వంశీ తహసిల్దార్ మునిందర్ మాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డి ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్యాల సింగల్ విండో చైర్మెన్ ముత్యాల రాంలింగారెడ్డి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి మల్యాల పట్టణ అధ్యక్షులుకటికం వినయ్ దూడం రామాంజనేయులు నక్క అనిల్ తాళ్ల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు మేలు రకం విత్తనాలు మాత్రమే వాడుకోవాలి

**- జిల్లా వ్యవసాయ అధికారి రామారావు**

**సూర్య చొప్పదండి**

మండలంలోని గుంలపూర్ రైతు వేదిక లో రైతు లకు వానా కాలంలో సాగుకు సన్నదం చేయడం కోసం సమావేశం నిర్వహించా రు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ సంచాలకు జె రామారావు మాట్లాడుతూ రైతు మేలైన విత్తనాలు వాడుకోవాలని నూచించారు. ఎరువులు మోతాదులో వాడుకోవాలని



సేంద్రియ ఎరువులు అంతర పంటలు వాడుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిలు క రవీందర్ మాట్లాడుతూ రైతులు పంటలు నమోదు చేస్కోవడం , విత్తన శుద్ధి, రైతు భీమా నమోదు చేస్కోవడం వాటి పై సూచనలు చేశారు. కార్యక్ర ‌మంలో ఎంపీటీసీ గుంలపూర్ బత్తుల లక్మినారయణ, మండల వ్యవ సాయ అధికారి వి.వంశీకృష్ణ, విస్తరణ అధికారి సాయి ప్రసన్న రైతులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ వినియోగదారుల సదస్సు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల్లో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం వినియోగదారుల సదస్సు (కోర్టు) ఈనెల 15వ తేదీ శనివారం హుజురాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసినట్లు ట్రాన్స్ కో రూరల్ ఏఈ వీరాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిఎస్పీడిసిఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ కేఎన్ గుట్ట పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ వినియోగదారులు తమకు సంబంధించిన విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్లు మార్చటం, వోల్టేజి హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు వాడకానికన్న హెచ్చు మొత్తంతో గల బిల్లులు, కేటగిరి హుజురాబాద్, కేశవపట్నం, సైదాపూర్ మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి సమస్యలపై దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 వరకు తీసుకుంటారని ఆయన తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు తమ సమస్యల పరిష్కారం కోసం ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**సూర్య, హుజురాబాద్**



కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న అవినీతిని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బట్ట బయలు చేస్తే ఓర్చుకోలేని కాంగ్రెస్ నాయకులు ఆయనపై విమర్శలు చేయడం సరికాదని హుజురాబాద్ సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ లోని ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా ఫ్లై యాష్ స్కాం గురించి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంత్రి కనుసన్నలోనే స్కామ్ జరుగుతుందని ఆధారాలతో నిరూపిస్తే ఇప్పటి వరకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఎందుకు స్పందించడం లేదని ఆయన అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఫ్లై యాష్ ను రామగుండం నుంచి ఖమ్మం కి తరలిస్తూ కోట్లు గడిస్తున్నారని అన్నారు. నిబంధనలకు లోబడి యాష్ తరలిస్తే తమకి ఇబ్బంది లేదని ఎమ్మెల్యే చెప్పినప్పటికీ హుజురాబాద్ మార్గం గుండా కాకుండా హుస్నాబాద్ నుంచి ఫ్లై యాష్ తరలించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన అన్నారు. హుజురాబాద్ ప్రజల ఓట్ల తోటి గెలిచిన ఎమ్మెల్యే హుజురాబాద్ ప్రజలు సమస్యలపై స్పందిస్తుంటే ఎమ్మెల్యేను అడ్డుకుంటామని అనడం సమంజసం కాదని అన్నారు. ప్రజల కోసం కొట్లాడే గులాబీ సైనికులను అడ్డుకునే శక్తి కాంగ్రెస్ కు లేదని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గూడూరు ప్రతాప్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇరుమల్ల సురేందర్ రెడ్డి, అనిల్ యాదవ్, కొ%శీ%ద్ర నరేష్, మిడిదొడ్డి అశోక్, మాజీ సర్పంచులు మిడిదొడ్డి ఎల్లయ్య, కన్నబోయిన తిరుపతి, సతీష్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత దుస్తులు పంపిణీ

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం చెల్పూర్, కాట్రపల్లి, తుమ్మనపల్లి లలో గురువారం విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇరుమల్ల రాణి, ఎంపీటీసీ రావుల అనిత, రాజేశ్వర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు అనురాధ, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, కిరణ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ వివో రాజ సులోచన, రావుల వెంకట్, మిడిదొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం ను గురువారం రోజు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం ను నిర్వహిస్తున్నదని చెప్పారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజున విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు నోట్ పుస్తకాలు యూనిఫాం లు అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు పట్టించుకోలేదు అని నిర్లక్ష్యం చేశారని చెప్పారు. పాటశాలలో వాస్ రూమ్ లు, మైనర్ రిపేర్లు, వాటర్ సమస్యలను తక్షణమే ఈ ప్రభుత్వం పరిష్కరించి అభివృద్ధి చేస్తుంది అని చెప్పారు. పాటశాలలో ఏ సమస్యలున్న, నా దృష్టికి తీసుకురావాలని వెంటనే వాటిని పరిష్కరించటానికి కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి



ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయులు విద్యార్థులను తమ స్వ%శీ%త పిల్లలలాగా చూసుకోవాలని కోరారు. ప్రతి పాఠశాలలో ఫలితాలు మెరుగ్గా రావాలని కోరారు. చొప్పదండి నియోజక వర్గం ఉన్నత విద్యకు కేంద్రంగా తయారు కావాలని ఈ ప్రాంతం రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఉండాలని దీనికి ప్రతి ఒక్క ఉపాధ్యాయులు కృషి చేయాలనీ సూచించారు. రానున్న రోజులలో ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. కలెక్టర్ యాస్మీన్ భాష మాట్లాడుతూ జిల్లాలో అన్ని ప్రభుత్వ పాటశాలలో మౌలిక వసతులను కల్పిస్తున్నాం అని చెప్పారు. దీని కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులను మంజూరు చేసింది అని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ప్రతి రోజు పాఠశాలకు రావాలని కోరారు. పేద వారి కోసం ఉచితంగా అన్ని వసతులు కల్పించి ఉచిత విద్యను ప్రభుత్వం అందించడం జరుగుతుంది అని చెప్పారు దీనిని ప్రతి పేద కుటుంబం వినియోగించుకోవాలని సూచించారు. తల్లి తండ్రుల కమిటీ ల పాత్ర చాలా గొప్పదని ప్రతి తల్లి తండ్రులు పాఠశాలలో జరిగే సమావేశాలకు తప్పకుండా హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి మెన్నేని స్వర్ణలతరాజనర్సి%శీ%గా రావు,డిఈవో జగన్ మోహన్ రెడ్డి, డీపీవో దేవరాజు, డిఆర్డిఎ పిడి సంపత్ రావు, ఆర్డీవో మధుసూదన్, ఎంపిడివో స్వరూప, ఎంపీవో వాసవి, ఏంఈవో శ్రీనివాస్,వైస్ ఎంపిపి ప్రసాద్,ఎంపీటీసీలు మల్లారెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, లక్ష్మన్, రాజేశ్వరీ, ఈవో వంశీ,పాఠశాల ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు,విద్యార్థులు, అదికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, మహిళ సంఘం అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓ వైపు హరిత హారం మరో వైపు చెట్ల చేదనం

**- అధికారుల సమన్వయ లోపం తో మోడుబారుతున్న చెట్లు**

**సూర్య ఎండపల్లి**



ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న హరిత హారం పథకం లో బాగంగా పచ్చదనాన్ని పెంచుతూ మరివైపు రోడ్ల కు ఇరువైపులా పెంచిన చెట్ల ను విద్యుత్ అధికారులు నరకడం మండలంలోని పరిపాటిగా మారింది. ప్రకృతిని పచ్చగా, ఆరోగ్యకర వాతావరణంగా మార్చే శక్తి ఒక్క చెట్లకు ఉన్నది కానీ ఏమాత్రం అతిశయోక్తి లేదు.వృక్షాలను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి మొక్కలు నాటి పెంచి సంరక్షించండి అంటున్న గత ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది కానీ ఎలాంటి ప్రయోజనం లేదు విద్యుత్,ఆర్ అండ్ బీ అధికారులు, గ్రామ పంచాయతీ ల సమన్వయ లోపం కారణం, వల్ల వేలాది చెట్లు మధ్యలోనే మోడుగా మారుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలు,పట్టణాల్లో,రోడ్ల వెంట పచ్చని చెట్లను పెంచి పర్యావరణాన్ని రక్షించాలని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి హరితహారం కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటుతుంటే, దీనికి భిన్నంగా విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతోందని నాటిన చెట్లను ఆ శాఖ అధికారులు నరికి వేస్తున్నారు. ఎండపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రధాన రహదారులకు ఇరువైపులా చెట్లను నరికివేయడం చట్ట వ్యతిరేకమైన, అన్ని శాఖల అధికారుల సమన్వయ లోపంతో విద్యుత్ తీగల కింద నాటిన మొక్కలు ఎదిగిన కొన్నాళ్లకే నరికివేతకు గురవుతున్నాయి. తక్షణమే సంబంధిత అధికారులు రాబోయే వర్షా కాలంలో చొరవ తీసుకుని ఈసారైనా సమన్వయ లోపం లేకుండా చెట్లను విద్యుత్ వైర్ల కింద కాకుండా ప్రభుత్వ భూములలో ఇండ్లలో పెంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



### పోచమ్మ బోనాల జాతరలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు

**సూర్య జగిత్యాల టౌన్**

జగిత్యాల్ అర్బన్ కాలనీలో పోచమ్మ బోనాల జాతర మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ డా.బోగ శ్రావణి గురువారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బోనమెత్తి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, భానుప్రియ, సింగం పద్మ, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు చింత సుదీర్, నరేందర్, రవి, శ్రీనివాస్, మొగిలి రాజ్ కుమార్, విజయ్ స్థానిక నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

## కలెక్టరేట్ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల నిరసన

**సూర్య జగిత్యాల**

ఆశా వర్కర్లకు ఎలాంటి రాత పరీక్షా లేకుండానే ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జగిత్యాల జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన ప్రభుత్వాన్ని కోరారు. ఆశాలకు నష్టం కలిగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎగ్జామ్ పెట్టే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సులోచన డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల డిమాండ్లు నెరవేర్చాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా గురువారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ముందు ఆశాలు నిరసన చేపట్టారు. దీనికి సీఐటీయూ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సులోచన మాట్లాడుతూ అసెంబ్లీ



ఎన్నికలకు ముందు ఆశా వర్కర్లకు ఇచ్చిన డిమాండ్లను నెరవేర్చే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సూచించారు. ఆశాలకు టార్గెట్ ఇస్తూ పని ఒత్తిడి తీసుకువస్తూ మానసిక వేదనకు గురి చేస్తున్న అధికారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పని భారం తగ్గించే విధంగా జాబ్ చార్జ్ ఉత్తర్వులను ఇవ్వాలని కోరారు. జీతాలు చెల్లించడంలో ఆలస్యం చేయకుండా ప్రతినెల రెండవ తారీఖునే అందజేయాలని కోరారు. వీటితోపాటు ఆశ వర్కర్ల ఇతర న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆశ యూనియన్ అధ్యక్షురాలు ఆత్మకూరి లత, కార్యదర్శి మమత, జిల్లా కమిటీ సభ్యురాళ్లు జీవలక్ష్మి, జ్యోతి, వసంత, సంధ్య, దివ్య, సరిత, రాణి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్, జిల్లా నుండి పెద్ద ఎత్తున ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్‌కు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఫిర్యాదు**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని 4వ వార్డులో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, నియమ నిబంధనల మేరకు జరుగుతున్నాయా లేదా అని తేల్చి అక్రమ నిర్మాణాలు అయితే చర్యలు తీసుకోవాలని గురువారం జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఫిర్యాదు చేస్తూ లేఖ రాశారు. జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్ లో గల దేవిశ్రీ గార్డెన్‌కు సమీపంలోని జగిత్యాల మున్సిపాలిటీలోని వార్డు నెం.4లో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పక్కదారి పట్టించి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ నిర్మాణాన్ని అనుమతులు తీసుకున్నారా లేదా అనుమతులు లేకుండా చేశారా అనేది విచారణ జరిపించాలని సూచించారు. ఒక వేళ అనుమతి ఉంటే అనుమతి ప్రకారం నిర్మాణమా, అక్రమ నిర్మాణామా తేల్చి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరారు.అంతేకాకుండా ఇంత జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ విభాగం ఏం చేస్తోందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. ఏమైనా అక్రమ నిర్మాణంపై విచారణ చేసి సంబంధిత వారిపై అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు పంపిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సూచించారు.

## ప్రభుత్వాలు మారిన పథకాలు అమలు చేసేది ప్రజా ప్రతినిధులు.

**- రాయికల్ లో ఘనంగా బడిబాట కార్యక్రమం - ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**సూర్య రాయికల్**

ప్రభుత్వాలు మారిన పథకాలు అమలు చేసేది ప్రజా ప్రతినిధులు మాత్రమే అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం లో భాగంగా జిల్లా,మండల పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్ లు,నోట్ బుక్కులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ఏదైనా మంచి కార్యక్రమాలు అమలు చేయాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిదులది అన్నారు.మన ఊరు మన బడి కార్యక్రమంలో ఎంపికైన పాఠశాలలో ఇంకా పూర్తి కాని పనులు పూర్తి చేసే విదంగా అధికారులు చొరవ తీసుకోవాలి అని అన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాల పిల్లలు పోటీ నీ తట్టుకునే విధంగా ఆంగ్ల మాధ్యమం లో విద్య భోధన,పేద మధ్య తరగతి



పిల్లల కోసం ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం లో విద్య బోధన మరియు తెలుగు,ఆంగ్లం లో పుస్తకాల ప్రచురణ చేయటం జరిగిందన్నారు.కరోనా కష్ట కాలంలో సైతం తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ విద్య,పాఠశాల మౌలిక సదుపాయాల కల్పన కు విశేష కృషి చేశారు అన్నారు.పేద మధ్యతరగతి పిల్లల కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా గురుకులాలు ఏర్పాటు చేసి,1 కోటి 31 లక్షల తో జిల్లా మండల పరిషత్ పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధి చేయడం జరిగింది అన్నారు.పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలి, అప్పుడే పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉపయోగం అన్నారు.కెసిఆర్ హయం లోనే రాయికల్ పట్టణ అభివృద్ధి జరిగిందన్నారు. రాయికల్ పట్టణం ను మున్సిపల్ గా చేసి,నిదులు మంజూరు చేసింది కెసిఆర్ అని,గత తెలంగాణ ప్రభుత్వం ఆలోచన ప్రకారం గానే విద్యార్థులకు ముందుగానే పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ పంపిణీ అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మోర హనుమండ్లు,ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, జెడ్పిటిసి అశ్విని జాదవ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గండ్ర రమాదేవి, ఎస్సీ కార్పొరేషన్ జిల్లాఅధికారి లక్ష్మి నారాయణ, కౌన్సిలర్ లు అనురాధా రమేష్,తురగ శ్రీదర్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు సొహెల్,మహేందర్ బాబు,ఎమ్మార్వో కయ్యూమ్, ఎంపీడీవో చిరంజీవి,మండల విద్యాధికారి గంగాధర్, పేరెంట్స్ కమిటీ ఛైర్మెన్ లహరి, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు,అధ్యాపకులు, నాయకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రభలకుండా కట్టుదిట్టమైన చర్యలు

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సీజనల్ వ్యాధులు ప్రభలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సీజనల్ వ్యాధుల నివారణపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. వర్షాకాలం నేపథ్యంలో దోమలు అధికం కావడం వల్ల సీజనల్ వ్యాధులు విస్తరించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో దోమల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

గత సంవత్సరం అధిక డెంగ్యూ కేసులు నమోదయిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రాంతాల్లో పారిశుధ్యనిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గత సంవత్సరంలో 518 డెంగ్యూ కేసులు నమోదు కాగా, జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటి వరకు 24 కేసులు నమోదు అయ్యాయని, డెంగ్యూ కేసులు నమోదయిన ప్రాంతాల పరిసరాల్లో ఫాగ్గింగ్ నిర్వహించాలని, డెంగ్యూ లక్షణాలు గల వారికి వెంటనే పరీక్షలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, కేజీబీవిలలో చదివే పిల్లల ఆరోగ్యంపై ప్రతి రోజూ మానిటరింగ్ చేయాలని, అక్కడ పారిశుధ్య నిర్వహణ, పిల్లల ఆరోగ్యంపై వార్డెన్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు, ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామంలో ఏర్పాటు చేసిన పారిశుధ్య, ఆరోగ్య కమిటీలను భాగస్వామ్యం చేస్తూ విస్తృత ప్రచారం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.



సీజనల్ వ్యాధుల నియంత్రణ పట్ల తీసుకోవాల్సిన చర్యలపై గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయాలని, గ్రామీణ ప్రాంతంలో యువతను, వివిధ సంఘాలను భాగస్వామ్యం చేస్తూ చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో, మున్సిపాలిటీలలో మురికి కాలువలను వెంటనే శుభ్రం చేయాలని, నీటి ప్రవాహానికి అడ్డంకి లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, డి.పి. ఓ. ఆశాలతా, జిల్లా మలేరియా అధికారి సుధాకర్ రెడ్డి, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డి.జనార్ధన్, బి.సి. అభివృద్ధి అధికారి రంగా రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, డి.ఎస్.సి.డి. ఓ. నాగలైశ్వర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఎద్దులను తరలిస్తున్న డిసిఎం పట్టివేత

## -మరో వాహనాన్ని వదిలిపెట్టారని ఆందోళన..

## -12పశువులను బలవంతంగా కుక్కి వధశాలలకు

**సూర్య-పెద్దపల్లి టౌన్**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా నుండి హైద్రాబా దుకు ఎద్దులను అక్రమంగా తరలిస్తున్న డిసిఎం వాహనాన్ని పోలీసులు పెద్దపల్లిలో పట్టుకున్నారు. దీనికి సంబందించిన వివరాళిలా ఉన్నాయి. బక్రీద్ పండగను పురస్కరించుకొని కొమురభీం ఆసిఫాబా దు జిల్లా నుండి హైద్రాబాదుకు ఏపి01వై4127 నంబరు గల డిసిఎం వ్యానులో 12ఎద్దులను వధశాలలకు తరలిస్తున్నట్లు తెలియడంతో రాష్ట్రీ య హిందూ పరిషత్ నాయకులు వెంటనే పోలీసు లకు సమాచారం అందించారు. పెద్దపల్లిలోని కూనారం చౌరస్తా వద్ద సిబ్బందితో కాపు కాసిన ఎస్సై మల్లేషం ఎద్దులతో వెళుతున్న వాహనాన్ని నిలిపి తనికీ చేయగా అందులో 12ఎద్దులు ఉన్నట్లు గుర్తించారు. పోలీసులను చూడగానే డిసిఎం డ్రైవర్ వాహనాన్ని అక్కడే నిలిపివేసి పరారయ్యాడు. అక్కడికి చేరుకున్న గో సంరక్షణ నాయకులు వ్యానులో ఉన్న ఎద్దులను పోలీసుల సూచన మేరకు సుల్తానాబాదు గోశాలకు తరలించారు. సందర్భంగా ఎస్సై మల్లేష్ మాట్లాడుతూవైద్యుల నివేధిక అనంతరం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**డిసిఎంలో బలవంతంగా కుక్కి :**బక్రీద్ నేపథ్యంలో హైద్రాబాదుకు ఎద్దులను తరలి స్తున్న తీరు అమానవీయంగా ఉంది. 12ఎద్దులను ఒకదానిపై ఒకటి బలవంతంగా ఎక్కించి, తాళ్ళతో కట్టి పడేశారు. పశువులకు కనీసం నీటిని సైతం అందించకపోవడంతో నీరసించిపోయాయి. వాటి ని చూసిన జనాల హృదయాలు చలించిపో యాయి. అయ్యోపాపం అంటూ జనాలు నిస్సహాయతను వెలిబుచ్చారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిరసన చేపట్టిన వారిలో రాష్ట్రీయ హిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల రమేష్, హిందూవాహి ని, గో సంరక్షణ నాయకులు వియ్యంకార్ సాయి కుమార్, ఆడెపు రమేష్, గడ్డం శ్రీనివాస్, రంగు సంతోష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ కళాశాలలో హాస్టల్ డే వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలోని రెండు హాస్టల్స్ లో బుధవారం అర్ధరాత్రి హాస్టల్ డే వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. బాలుర, బాలికల వసతి గృహాల్లో కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ లు కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. హాస్టల్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేకమైన వంటకాలు, స్వీట్లు, ఐస్ క్రీమ్ అందించారు. మరో రెండు రోజుల్లో కళాశాలను వదిలి వెళ్తున్న ఫైనలియర్ విద్యార్థులు ఉత్సాహంగా ఇట్టి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇఇఇ విభాగ అధిపతి ఆర్.దుర్గారావ్, డిఇఇ సతీష్, ఆఫీసు సూపరిండెంట్ రవికుమార్, లైబ్రరీ ఇంచార్జి రమణ, హాస్టల్స్ ఇంచార్జి సుమన్, కేర్ టేకర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రికార్డులు పరిశీలించిన ఆర్డీఓ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండల తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను గురువారం మంథని ఆర్డీవో వి. హనుమానాయక్ పరిశీలించారు. ధరణి పోర్టర్ లో ఎన్ని సమస్యలు పెండింగ్ ఉన్నాయి!వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో రామగిరి తహసీల్దార్ బోర్కారి రామచంద్రరావు, సీనియర్ సహాయకులు పోనగంటి సంపత్, ఆర్.ఐ లు పొట్ట రాజబాబు, రెవెళ్లి.నిహారిక,జూనియర్ సహాయకులు ఏ.రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# రోడ్డుపై ఆగిపోయిన చెత్త సేకరణ వాహనం

## -విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లిన 25వ డివిజన్ కార్పొరేటర్ సుమలత

## -అధికారుల తీరుపై ధ్వజం

**సూర్య-గోదావరిఖని**



రామగుండం నగరపాలక సంస్థ పరిది లోని 25 వ డివిజన్ లో చెత్త సేకరణకు వెళ్లిన ఓ వాహనం గురువారం డంప్ యార్డ్ నుండి తిరిగి వస్తుండగా మధ్యలోనే రోడ్డుపై ఆగిపోవడంతో ఆ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత-రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం కార్పొరేషన్ లో అవినీతి రాజ్య మేలుతుందని, ఇక్కడ పనిచేస్తున్న అధికారులు చెత్త సేకరణకు సంబంధించిన వాహనాల డీజిల్, పెట్రోల్ విషయంలో భారీ అవకతవకులకు పాల్పడుతున్నారనేది చెత్త సేకరణకు వెళ్లిన ఆటో మధ్యలో ఆగిపోవడంతో ప్రస్ఫుటం అవుతుందని అన్నారు. పారిశుధ్య వాహనాలలో డిజిల్ తక్కువ పోస్తూ... రికార్డుల్లో ఎక్కువ రాస్తూ చేతివాటం ప్రదర్శిస్తున్న సదరు సెక్షన్ అధికారి పై చర్యలు తీసుకోవాలని తాను గతంలో కోరినప్పటికీ అధికారులు ఇంకా తాత్సారం చేయడం పలు అనుమానాలకు తావిస్తోందని చెప్పుకొచ్చా రు. గతంలో కంటే ఇప్పుడు 40 శాతం డీజిల్ వినియోగం తగ్గిందంటూ అధి,కారులు సదరు సెక్షన్ అధికారిని మెచ్చుకుంటున్నారని తానే బహిరంగంగా ప్రచారం చేసుకుంటున్నాడని, డీజిల్ వినియోగం 40 శాతం తగ్గినప్పుడు రూ.16 లక్షల బిల్ ఎలా అవుతుందని, అవినీతిని రూపుమాపండి అంటే అవినీతిని తగ్గిస్తున్నామని చెప్పడం హాస్యాస్పదమని కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు అన్నారు. ఇప్పటికే నగరపాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్లో చెత్త పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అధికారులు డీజిల్ కుంభకోణం పై దృష్టి సారించి సదరు శిక్షణ అధికారిపై చర్యలు తీసుకొని, పూర్తిస్థాయిలో పరిశుద్ధ పనులు జరిగేలా చూడాలని ఆమె కోరారు.

# పెద్దపల్లి డ్రగ్ ఇన్స్పెక్టర్‌గా శ్రావణ్ కుమార్

**సూర్య-పెద్దపల్లి రూరల్**



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన డ్రగ్ ఇన్స్పెక్టర్ నియామకాల్లో భాగంగా పెద్దపల్లి జిల్లాకు డ్రగ్ ఇన్స్పెక్టర్‌గా పి. శ్రావణ్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం బాధ్యతలు తీసుకొని సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.

# బదిలీపై వెళుతున్న అధికారికి ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 ఏరియా ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న పాలపర్తి ఎలీషా కార్పొరేట్ స్టోర్స్ జీఎంగా పదోన్నతి పొంది బదిలీ పై వెళుతున్న సందర్భంగా ఏ.ఎల్.పి ప్రాజెక్ట్ అధికారి కొలిపాక నాగేశ్వరరావు, ఎస్వోటూ జీఎం బి. సత్యనారాయణ తో పాటు ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో వివిధ పదవుల్లో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. జీఎం స్టోర్స్ గా పదోన్నతి పొందినందుకు గాను వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సీతారామం, పర్చేజ్ డీజీఎం పి. డి.సుధాకర్, ఎస్ వో ఏం కె. జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం సభ్యులు అన్నారు.రామగిరి మండలం రామయ్యపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం సభ్యులచె బడిబాట ప్రతి తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, ఇంగ్లీష్ మీడియం విద్యాబోధన, మధ్యాహ్నం భోజనం లాంటి అన్ని సౌకర్యాలు కలిగిస్తున్నారని, కనుక అందరూ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకునేలా ప్రతి తల్లి తండ్రి చొరవ తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. యువత చెడుతూవ పట్టకుండా మంచి మార్గంలో నడవాలని, నేటి యువత 30 సంవత్సరాలు నిండకుండానే యాక్సిడెంట్లలో, అనారోగ్యాలతో చాలామంది మరణాలపాలవుతున్నారని, తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగులుస్తున్నారని అన్నారు. నేటి యువత రేపటి దేశ భవిత అని యువతరం గ్రహించాలని, తల్లిదండ్రులు కన్న కలలు నిజం చేయాలని పాటల రూపంలో అవగాహన కల్పించడం జరిగింది. అలాగే వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఆర్ఓ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాకారులు కోండ్ర వెంకన్న గౌడ్, ఇల్లందుల మల్లేష్ గౌడ్, జనగామ రాజనర్సు, ఈదునూరి పద్మ, బుర్ర శంకర్ గౌడ్, సలేంద్ర రాజన్న, దీకొండ శ్రావణ్, కట్కూరి శ్రీవల్లి, జిన్న, తదితరులు పాల్గొన్నారు.

# అడ్రియాల గనిలో పనిచేసే కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ అడ్రియాల గనిలో పనిచేసే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు యూనియన్ ఆర్జీ-3 కార్యదర్శి డి.కొమురయ్య గురువారం ఎపిఎ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందచేశారు. గనిలో మౌలిక వసతులు కల్పించాలని, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏం.వెంకటేశ్వర్లు,ప్రభాకర్, ఎండి.అహ్మద్ పాషా, రమణా రెడ్డి,ఈ.కుమార్, వేణుగోపాల్,రవికుమార్,సుధాకర్, మనోహర్,తిరుపతి, ఎండి.హాబీబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

- మానకొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో (15)
- ఎల్ ఎం డి పోలీస్ స్టేషన్ల పరిధిలో (09)
- ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులు మొత్తం 34 మందిపై కేసు నమోదు
- కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలో గల అలుగునూర్ మరియు రేణికుంటల వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 24 ట్రాక్టర్లను పట్టుకుని వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్లకు తరలించామని కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమ తరలింపుకు బాధ్యులైన డ్రైవర్లు మరియు ట్రాక్టర్ల యజమానులైన తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డి. పోలీస్ స్టేషన్ పరిధిలోని రేణికుంట గ్రామానికి చెందిన గోనెల సంపత్,బొంగొని రాజు, ఇరుగదిండ్ల సమ్మరాజు, ఇరుగదిండ్ల సారయ్య , బోయిని అనిల్ రాజు , పల్లపు ఎల్లయ్య , కొత్తపల్లి కి చెందిన మార్క అభిషేక్ , ఎల్కతుర్తి జితెందర్ , నోముల వెంకటస్వామి లు కాగా,మానకొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలైన వేగురుపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని గాజుల రాజేశ్వరి , డ్రైవర్ సుంక అజయ్ , ఎత్తవేణి శ్రీనివాస్ , రాపాక రాజ్ కుమార్ , ముంజ రమేష్, కీర్తి సంపత్ , కొమిరె ప్రణయ్ వంశీ , చింతకాయల అనిల్ , మామిడి అంజయ్య , కనుకుంట్ల రాజు , అడ్డు వెంకటేష్ , చింతకాయల రాజశేఖర్ ,లింగాపూర్ గ్రామానికి చెందిన గౌరెల్లి హరితేజ , దాడి ఎల్లయ్య , ఆవుల గణేష్ , శ్రీనివాస నగర్ కు చెందిన దురుముట్ల అనిల్ , అనవేని కుమార్ , లక్ష్మీపూర్ కు చెందిన చుక్క రమేష్, కల్వ రవి లు , విలాసాగర్ కి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న మొహమ్మద్ అజీమ్ , సదాశివపల్లికి చెందిన కౌటం రమేష్ , మానకొండూరుకు చెందిన నెల్లి రాజశేఖర్ మరియు వెల్ది గ్రామానికి చెందిన రుద్రవరం జంపయ్యలపై మొత్తం 34 మంది పై ఐపీసీ సెక్షన్ 379, 21(4) మైన్స్ అండ్ మినరల్స్ ఆక్ట్ తో మరిన్నిసెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని రూరల్ ఏసీపీ తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఫామ్ ఆయిల్ పంట ద్వారా అధిక లాభాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



రైతులు ఫామ్ ఆయిల్ పంట ద్వారా అధిక లాభం పొందవచ్చని, ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని, విదేశాల నుండి వచ్చిన శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి గ్రామంలో జిల్లా ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. తిరుమల ఆయిల్ ఫామ్ కేం ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో కంపెనీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో థాయిలాండ్, ఇండోనేషియా, మలేషియా నుండి విదేశీ శాస్త్రవేత్తలు హాజరైన రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ఫామ్ ఆయిల్ పంట సాగు చేయడంతో పాటు అంతర్ పంటలు వేసుకొని మంచి లాభాలు పొందవచ్చునని, ఈ పంట ద్వారా రైతులకు తాలు, కట్టింగ్ వంటి సమస్యలు లేవని, ప్రభుత్వం ప్రొచ్ఛహకంగా సబ్సిడీ అందిస్తుందని, ఈ పంటకు సంబందించిన విత్తనాలు, మలేషియా నుండి దిగుమతి చేసుకుని రైతులకు సబ్సిడీ గా అందిస్తుందని, పంటను అమ్ముకోవడానికి ఇక్కడ త్వరలో ప్రభుత్వం సహకారంతో కంపెనీని ప్రారంభిస్తామన్నారు,

## అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలి

- ఎస్ ఈ సత్యనారాయణ

**సూర్య కథలాపూర్**



ఈ వర్ష కాలంలో వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఎ ఈ జమీల్ పాషా,సిబ్బందిని ఎస్ ఈ సత్యనారాయణ ఆదేశించారు. గురువారం ఆయన మండలము లోని 33/11కేవి సబ్ స్టేషన్ ను తనిఖీ చేశారు.అనంతరం లాగ్ బుక్, వ్యాక్యుమ్ సుర్క్యూట్ బ్రేకర్, రిలే లోని అంతరాయం వివరాలను,వినియోగదారులకు ఎన్నిసార్లు, ఎంత సమయం, అంతరాయాలు ఏర్పడ్డాయని పరిశీలించారు. సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని లైన్ లను పరిశీలించి అవసరమైన చోట ఎయిర్ బ్రేక్ స్విచ్‌లు, లూస్ లైన్ ఉన్నచోట మిడిల్ పోల్ లు వెంటనే ఏర్పాటు చేయాలని, లైన్ ల మీదుగా, అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి వినియోగదారులకు నిరంతరం విద్యుత్ ను అందించాలని ఎ ఇ లకు ఆదేశించారు. సిబ్బంది విద్యుత్ పనులు చేసే సమయంలో, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఎర్త్ రాడ్ లు, చేతికి గ్లోవ్స్, తలకు హెల్మెట్, తదితర రక్షణ పరికరాలను వాడాలని పేర్కొన్నారు. వినియోగదారులు, రెట్కతులు, పశువులు, ఇతర జంతువులు విద్యుత్ ప్రమాదాల భారిన పడకుండా ప్రతీ గ్రామంలో అవగాహన కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా డి ఈ తిరుపతి, ఎ డి ఈ టెక్నికల్ నగేష్ కుమార్, ఎ డి ఇ ఆంజనేయ రావ్, శ్రీధర్, శ్యాం, నవీన్, సుస్మిత, జ్యోతి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగాపెద్దమ్మ తల్లి బోనాల పండగ

**సూర్య మల్యాల**



మండలంలోని తక్కలపల్లి గ్రామంలో గురువారం ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాల పండగ అంగరంగా వైభవంగా నిర్వహించారు మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో డప్పు చప్పుళ్ల మధ్యన ఊరేగింపుగా వెళ్లి పెద్దమ్మ ఆలయంలో బోనాలు నైవేద్యం గా సమర్పించారు ఈ సందర్భంగా మహిళలు పెద్దమ్మ తల్లిని పాడిపంటలు మంచిగా పండాలని పిల్ల జల్ల చల్లగా ఉండాలని దేవుని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు విద్యలో ప్రతిభ చాటాలి

-జిఎంలు సుధీర్ కుమార్ జా, సుధాకరరావు, వెంకటేశ్వర్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**



విద్యార్థులు విద్యలో ప్రతిభ చాటాలని ఆర్ఎఫ్ సిఎల్ సీజీఎం సుధీర్ కుమార్ జా, ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు, ఏపీఎ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని జేఎన్టీయూ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా ఆర్ఎఫ్ సిఎల్ సిజిఎం సుధీర్ కుమార్ జా, ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు, ఏపీఎ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ క్రమశిక్షణ, అంకిత భావంతో కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా నృత్యాలు చేసి అలరించారు. వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ వేడుకలలో ఈఈఈ విభాగాధిపతి దుర్గా రావు, సూపరిండెంట్ రవి కుమార్, సతీష్, మూర్తి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ టౌన్ ఏసిపి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలోని పలుచోట్ల టౌన్ ఏసిపి నరేందర్ ఆధ్వర్యంలో గురువారంనాడు ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇట్టి స్పెషల్ డ్రైవ్ నందు డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపే దాదాపు 40 మంది మైనర్లు పట్టుబడ్డారన్నారు. పట్టుబడిన వాహనాలను కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ట్రాఫిక్ నియమాలపై అవగాహన లేని మైనర్లచేత, తల్లిదండ్రులు వాహనాలు నడిపించుట ప్రోత్సహించవద్ద న్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన వాహన యజమానులపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం వితరణ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం నిమ్మ పల్లి గ్రామానికి చెందిన విక్కుర్తి ఎల్లయ్య దుబాయిలో మరణించ గా, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తరపున 50 కేజీల రైస్ బ్యాగులను స్థానిక కాంగ్రెస్ నాయకులు మృతుని కుటుంబాని కిగురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్,గ్రామ శాఖ అధ్యక్షులు పెంతల శ్రీనివాస్ కర్ల రాజేష్ ,ధర్రా రవి, అజీమ్ పాషా సదానందం మానుక సత్యం నాగండ్ల భూమేష్ పుజం రాజం కె మహేందర్, బి ప్రభాకర్ బి రాములు చీకటి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ మైనార్టీ సెల్ కార్యదర్శి, డివిజన్ అధ్యక్షుల నియామకం

**సూర్య కరీంనగర్ టౌన్**



నగర కాంగ్రెస్ మైనార్టీ సెల్ కార్యదర్శిగా మహమ్మద్ అత్తి సోహెల్, 4వ డివిజన్ అధ్యక్షులుగా ఎస్. కె .ఉస్మాన్ పాషా, 52వ డివిజన్ అధ్యక్షులుగా ఎండి ఖాజ ఖలీల్ ఉద్దీన్ లను నియమిస్తూ నగర కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు అహ్మద్ అలీ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన వారు మాట్లాడుతూ నియామకానికి సహకరించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణకి, నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ ఏ మోసిన్ కి, మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ కి, నాయకులు హాజీ, ఇమ్రాన్, వసీం, సలీం, షాబాద్ లకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన వెంకట సాయి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు , కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా గురువారం రోజున పదవి బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో బిజెపి నాయకులు వెంకట సాయి ఢిల్లీలోనీ హోం మంత్రిత్వ శాఖ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకట సాయి మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రాజకీ య ప్రస్థానం బిజెపి కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమన్నారు. పార్టీ సిద్ధాంతాన్ని కట్టుబడి సామాన్య కార్యకర్త నుండి కేంద్రమంత్రి స్థాయి వరకు బండి సంజయ్ కుమార్ రాణించడం సంతోషంగా ఉందన్నారు.

## ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 60 మంది మైనర్లు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్‌లో బుధవారంనాడు నిర్వహించిన వాహన తనిఖీల్లో దాదాపు 60 మంది మైనర్లు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ పట్టుబడ్డారని టౌన్ ఏసీపీ నరేందర్ తెలిపారు. పట్టుబడిన మైనర్లనుండి వాహనాలు స్వాధీన పరుచుకున్నామని గురువారం నాడు వారి తల్లిదండ్రులని పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించామని తెలిపారు. మైనర్లు ట్రాఫిక్ నియమాలపై సరైన అవగాహ నా లేకుండా డ్రైవింగ్ చేయడం కలిగే అనర్థాలను వారికి వివరించా మన్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారిగురించి ఉదహరించారు. పట్టుబడ్డ వాహనాలకు జరిమానాలు విధించి విడిచిపెడుతు న్నామని , మరొక సారి పట్టుబడితే మైనర్లకు వాహనాలిచ్చే యజమానులపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ తో పాటు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఖరీముల్లా ఖాన్ , స్వామి , ఎస్సైలు ఇషాక్, శనిగల శ్రీకాంత్ లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వీణవంక మండల నూతన ఎమ్మార్వో లక్ష్మణ్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంకు గురువారం నూతనంగా ఎమ్మార్వో లక్ష్మణ్ బాధ్య తలను స్వీకరించారు. ఈ సందర్భం గా హిమ్మత్ నగర్ గ్రామ అధ్యక్షుడు గట్టయ్య, వీణవంక మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ అలుగువెల్లి మోహన్ రెడ్డి లు ఎమ్మార్వో ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

## కేంద్ర మంత్రిని కల్సిన కోలిండియా చైర్మన్, డైరెక్టర్లు

**సూర్య, సెంటినరీ కాలనీష**



భారతదేశ బొగ్గు గనుల శాఖ కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ని కోలిండియా చైర్మన్ పి.ఏం.ప్రసాద్, డైరెక్టర్ డా.బి.వీరారెడ్డి లు గురువారం మర్యాద పూర్వకంగా కల్సి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఇటీవల నూతనంగా బొగ్గు గనుల శాఖ మంత్రి గా కిషన్ రెడ్డి ని నియమించగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బొగ్గు గనుల అభివృద్ధికి సహకరించాలని కోరారు.



స్వేచ్ఛ దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 14 జూన్ 2024




# కేంద్ర మంత్రులకు శుభాకాంక్షలు..! సన్మానం..!!

**– భాజపా దళిత మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి : కుమ్మరి శంకర్**

**సూర్య, వేములవాడ టౌన్**

కేంద్ర మంత్రులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ లకు భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా గురువారం డిల్లీ లోని కేంద్ర పార్లమెంట్ భవనంలో కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి,కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్ కుమార్ లను మర్యాదపూర్వకంగా



కలిసి, పుష్పాగుచ్చాలు అందజేశారు.అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారు మరింత ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం గత 40 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ పార్టీకి వీరవిదేయుడిగా పేరుతెచ్చుకున్న బిజేపీ నేత కుమ్మరి శంకర్ ను కేంద్ర మంత్రులు ప్రత్యేకంగా అభినందించారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి నాయకుడు,కార్యకర్తలకు రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని వారు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే తమ ఏకైక లక్ష్యమని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్రస్థాయి,జిల్లాస్థాయి ముఖ్య నాయకులతో పాటుగా పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో బాగంగా పట్టణంలోని కుసుమ రామయ్య ఉన్నత పాఠశాలలో జడ్పీ ఛైర్పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి,జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ విద్యార్థులకు పుస్తకాలు,యూనిఫామ్స్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గురువులు బోధించే విద్యని శ్రద్ధగా పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఉన్నారు.తల్లిదండ్రులు ప్రయివేట్ పాఠశాలలకు మొగ్గు చూపకుండా ఎక్కువ ఫీజులు చెల్లించి ఇబ్బంది పడకుండా మన ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్ని చేర్పించాలని ప్రయివేట్ పాఠశాలలు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే మంచి విద్య నేర్పుతున్నారని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోతిల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తాం

**సూర్య సిరిసిల్ల టౌన్**



అసంఘటిత కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తున్న భారతీయ మజ్దూర్ సంఘ్ లో ప్రతి కార్మికుడు చేరాలని బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ సంఘమైన బీడీ కార్మిక సంఘ్ జిల్లా కన్వీనర్ కో కన్వీనర్లను నియమించారు.జిల్లా కన్వీనర్ నాగుల లావణ్య, కో-కన్వీనర్ రేగుల స్వప్న నియమిస్తూ నియామక పత్రాలను అందించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తున్న భారతీయ మజ్దూర్ సంఘ్ లో ప్రతి ఒక్కరు చేరాలని వారు పిలుపునిచ్చారు.

## మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిపై కేసు నమోదు..! రిమాండ్ కి తరలింపు

**– వేములవాడ డిఎస్పీ : నాగేంద్రచారి**

**సూర్య, వేములవాడ**



ఒకే భూమిని ఇద్దరు వ్యక్తులకు అమ్మి,సరిహద్దులు చూపెట్టకుండా మోసాలకు పాల్పడుతున్న సిరిగిరి రమేష్ పై కేసు నమోదుచేసి,14 రోజుల జ్యాడిషియల్ రిమాండ్ కి తరలించినట్లు వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి వెల్లడించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన సిరిగిరి రమేష్ అనే వ్యక్తి గత 20 సంవత్సరాల క్రితం తిప్పాపూర్ శివారులోని సర్వే నంబర్ 138,139, 141,142 లో గల 200 గజాల భూమిని శభాష్ పల్లి కి చెందిన లెంకల రాజు అనే వ్యక్తికి అమ్మి రూ.4 లక్షల తీసుకొని లెంకల రాజు కి భూమిని రిజిస్ట్రేషన్ చేసి, సరిహద్దులు సరిగా చూపెట్టకుండా ఇబ్బందులకు గురిచేసి, మరల అదే భూమిని లెంకల రాజు వద్ద నుండి సందవేణి ఎల్లవ్వకు 2021 సంవత్సరం నవంబర్ నెలలో మళ్లీ గిఫ్ట్ డీడ్ కింద రిజిస్ట్రేషన్ చేయించి, మళ్లీ ఆమెను బెదిరించి సదరు భూమిని తక్కువకు అమ్మినానని చెప్పి రమేష్ ఎల్లవ్వ వద్ద నుండి మళ్లీ రూ.1 లక్ష తీసుకున్నాడు.సరైన హద్దులు చూపించకుండా మోసం చేయగా సందవేణి ఎల్లవ్వ పిర్యాదు మేరకు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి సిరిగిరి రమేష్ ను గురువారం అరెస్టు చేసి 14 రోజుల జ్యాడిషియల్ రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పీ నాగేంద్రచారి వెల్లడించారు.

## క్రికెట్ టోర్నమెంట్‌లో విజేత రామిరెడ్డి పల్లె

**సూర్య ముస్తాబాద్**



యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు కొండాపూర్ గ్రామానికి చెందిన చిగురు అది మలన్ బాబా అధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో కొండాపూర్,రామిరెడ్డి పల్లె జట్లు తలపడగా రామిరెడ్డి పల్లె విజయం సాధించింది.మొదటి బహుమతిగా 3500,రెండవ బహుమతి 2000 అందించారు.

## కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన

**– అధునాతన డిజిటల్ తరగతులు – అర్బన్ జడ్పీటీసీ : మ్యాకల రవి**

**సూర్య,వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ అర్బన్ మండలంలోని అనుపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో గురువారం అర్బన్ జడ్పీ టీసీ మ్యాకల రవి చేతులమీ దుగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటుబుక్కులు,ఏకరూప దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరుగుతుందని, శిక్షణ పూర్తి చేసుకున్న నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని,అధునాతన డిజిటల్ తరగతులు కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులను అన్ని సదుపాయాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గర్డాస్ విఠల్,ఉపాధ్యాయులు కవిత,దేవేందర్,రమేష్, మానువాడ శంకర్,కామణి రవీందర్,లక్ష్మి,రజిత, లక్ష్మీనారాయణ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బండి బాధ్యతలు హర్షణీయం

**– భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు : ఎర్రం మహేష్**

**సూర్య, వేములవాడ టౌన్**



కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కు కేంద్ర మంత్రి పదవిలోచోటు కల్పిస్తూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా శాఖను కేటాయింపు నేపథ్యంలో గురువారం ఢిల్లీ లోని తన కార్యాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి,పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి,హార్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎర్రం మహేష్ మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ కు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి గా శాఖను భాజపా మోదీ ప్రభుత్వం కేటాయించడం,బాధ్యతలు స్వీకరించడం హర్షణీయమని, సామాన్య స్థాయి నుండి అసామాన్య స్థాయికి బండి అంచెలంచెలుగా చేరుకోవడం అందరికీ ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టాన్ని, పాఠశాలలలో పాఠ్య పుస్తకాల అమ్మకాలను నియంత్రించా లని టిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు రవి గౌడ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం తీసుకురా వాలని డిమాండ్ చేశారు.విద్యా సంవత్సరం ప్రారంభం అయినప్ప టికీ విద్య వ్యవస్థను పట్టించుకున్న పాపాన పోలేదని,ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలైన ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకువస్తామని,బలహీన వర్గాల విద్యార్థులకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం దురదృష్టకరమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ విద్యార్థి విభాగం విద్యార్థుల తరుపున నిరసన కార్యక్రమం చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నాయకులు ఒగ్గు అరవింద్,రుద్రవేణి సుదీప్,కొడం వెంకటేష్,రాపెల్లి భాను,ఎస్.డి అసిమ్,నరేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తి పంట సాగు చేసే రైతులకు అవగాహన

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి,రామన్నపేట, స్థంభం పల్లి , కోరెం,కొత్తపేట గ్రామాలలో గురువారం వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు.ప్రత్తి పంట ను సాగు చేసే రైతులు ఇప్పుడు నమోదైన వర్షపాతానికి తొందర పడి విత్తనాలు పెట్టకుండా కనీసం 60 మిల్లీమీటర్ ల వర్షపాతం నమోదు అయిన తర్వాత మాత్రమే విత్తాలి తొలకరి వర్షాలకు భూమి లోని ఉష్ణోగ్రత పూర్తిగా తగ్గదు అందువల్ల పెట్టిన విత్తనాలు సరిగ్గ మొలకెత్తవు కావున రైతులు ఒక మోస్తరు వర్షపాతం కురిసిన తర్వాత మాత్రమే ప్రత్తి విత్తనాలు పెట్టాలని ప్రత్తి లో అంతర పంటగా కందులు వంటివి సాగు చేయడం వల్ల మంచి లాభాలుంటాయి. ప్రత్తి పంటను బోదెల పద్ధతిలో నాటుకోవడం వల్ల మురుగు నీటిని సులభం గా బయటకి వెళ్లగొట్టవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీదేవి, రవళి, సాహితి గ్రామాలలో రైతులు పాల్గొన్నరు.

## షిరిడి సాయిబాబా 20వ వార్షికోత్సవ వేడుకలు..

**– ప్రత్యేక పూజలు నిర్వహించిన కొండూరు గాంధీ రావు..**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండ లం గోరంటాల గ్రా మంలోని సాయిబా బా ఆలయ 20వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం పుణ్యా వచనం రక్షాబంధనం అఖండ దీపారాధన అంకురార్పణ మండపారాధన అగ్ని ప్రతిష్ట ఆవాహిక దేవత హోమం పూర్ణాహుతి మంగళ హారతులు 32 రకాల కళాశాలతో కలాభిషేకం పంచామృతాల తో అభిషేకించి బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. వార్షికోత్సవ వేడుకలకు హాజరైన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొండూరు గాంధీరావు బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీటీసీ నాగభూషణం సింగల్ విండో డైరెక్టర్ అంజిరెడ్డి దండవేణి శ్రీనివాస్ భూమరాజం బండారి బాల్రెడ్డి నాగరాజు నర్సాగౌడ్ రమేష్ సత్యనారాయణతోపాటుపలువురు పాల్గొన్నారు.

# పత్తిపంట సాగుకే.. మండల రైతులాసక్తి

**సూర్య కోనరావుపేట**

ఈ ఏడాది పత్తి పంట సాగుపైనే మండల ంలోని రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు.గత అనుభవంతోనే ఈ సారి పత్తి పంటను సాగు చేసేందుకు సిద్ధమవుతుండటంతో పత్తి విత్తనాలకు డిమాండ్ పెరుగుతోంది.గత కొన్నేళ్లుగా సంప్రదాయ పంటల సాగుతో రైతులకు భారీ నష్టాలు వస్తున్నాయని భావించిన ప్రభుత్వం గత ఏడాది నుంచి పత్తి పంట సాగును ప్రోత్సహిస్తూ వస్తోంది. దీంతో ప్రత్యామ్నాయ పంటలైన పెసర, కంది, మొక్కజొన్న పంటల సాగు తగ్గుతూ వస్తోంది. పంట చేతికి వచ్చే సమయంలో మొక్కజొన్న, కంది పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతూ లబోదిబోమంటున్న పరిస్థితి ఏర్పడింది.ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఏడాది పత్తి పంటను సాగు చేసేందుకు మండల.రైతులు అధికంగా ఆసక్తి చూపిస్తున్నారు. అయితే అధికారులు భావిస్తున్నట్లుగా మిశ్రమ పంటల సాగు విస్తీర్ణం తగ్గి పత్తి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశాలు లేకపోలేదు. అంచనాలకు మించిన ధరలు అంతర్జాతీయ మార్కెట్లో ధరల హెచ్చు తగ్గుల కారణంగా పత్తి పంటకు ధరలు ఉండవని, ప్రచారం జరిగినప్పటికీ గత ఏడాది పత్తి ధరలు అంచనాలకు మించి పలికింది. దీంతో తెల్ల బంగారం సిరులు కురిపించడంతో ఈసారి కూడా రైతులు పత్తి సాగుపై భారీ ఆశలు



పెట్టుకుంటున్నారు.దీంతో ఈ ఖరీఫ్ లో దాదాపు ఐదువేల ఎకరాలకు పైగా పత్తి పంట సాగు విస్తీర్ణం పెరుగుతుందని అధికారులే చెబుతున్నారు.ఇప్పటికే రైతులు దుక్కులు దున్ని, విత్తనాలను కొనుగోలు చేసి తొలకరి వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. వర్షాధార పంటగా సాగయ్యే పత్తికి మండల వాతావరణం అనుకూలంగా ఉండడంతో పాటు నల్లరేగడి భూముల్లో అధిక దిగుబడులు రావడమే అసలు కారణమని రైతులు చెబుతున్నారు.అధికారులు మాత్రం మిశ్రమ పంటలను సాగు చేస్తేనే మంచి ఫలితా లు వస్తాయని సూచిస్తున్నారు. రైతులు స్వయంగా పత్తి సాగు చేసిన అనుభవంతోనే ముందుకు సాగుతున్నారు. తొలకరి వర్షాలకే పత్తి పంటను విత్తుతే చీడ పీడల నుంచి తట్టుకుని అధిక దిగుబడులు వస్తాయని పేర్కొంటున్నారు. వాణిజ్య పంటగా పత్తి పంటతో అప్పులు తీరే అవకాశం ఉందని రైతులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఒక ఏడాది నష్టం వచ్చిన మరో ఏడాది ఆదుకోకపోతుందా అనే భావనతో పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. అయితే ధరలు భాగానే ఉన్న పెట్టుబడి ఖర్చులు మరింతగా పెరిగి పోవడంతో లాభాలు అంతంత మాత్రంగానే వస్తున్నాయని రైతులు వాపోతున్నారు.. ఖరీఫ్ పంటల సాగుకు వ్యవసాయశాఖ అధికారులు ప్రణాళికలను సిద్ధం చేశారు. గతేడాది కంటే ఈ ఏడాది సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగనుంది. మూడు, నాలుగేళ్లుగా విస్తీర్ణం తగ్గినా గత ఏడాది ధరలు పుంజుకోవడంతో ఈ సారి పత్తి సాగుపై రైతులు ఎక్కువగా ఆసక్తి కనబరుస్తున్నారు.

# పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి..

**- 20వ తేదీన ఎవరూ మిస్ కావద్దు - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**- నులి పురుగు మాత్రల పంపిణీ ఏర్పాట్లపై సమీక్ష**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నులి పురుగుల నివారణ కోసం 1-19 సంవత్సరాల పిల్లలు, విద్యార్థులందరికీ ఈనెల 20వ తేదీన ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. 100% ఈ కార్యక్రమాన్ని అధికారులు, సిబ్బంది విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ నెల 20న జరగనున్న జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవాన్ని పురస్క రించుకొని ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ ఏర్పాట్లపై గురువారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నులి పురుగుల వల్ల ఎదురయ్యే ఆరోగ్యపరమైన సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలల్లో ప్రొజెక్టర్ ద్వారా



అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకునేందుకు ఆసక్తి చూపిస్తారని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో 1-19 వయస్సు గల చిన్నారులు విద్యార్థులు మూడు లక్షల 42,323 మంది ఉన్నారని పేర్కొన్నారు. ఇందుకుగాను 3,48,900 మాత్రలు జిల్లాకు చేరుకున్నాయని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, బీసీ, ఎస్సీ హాస్టల్లు, గురుకులాలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. 20వ తేదీన మిస్సయిన వారికి 27వ తేదీన కచ్చితంగా మాత్రలు వేయించాలని పేర్కొన్నారు. చిన్నారులు పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిశుభ్రత పాటించడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలందరికీ వేయించాలని సూచించారు. మాత్రల పంపిణీపై గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని 100% విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, డీపీఓ రవీందర్, డీఐఓ సాజిదా హత హరీ, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ జువేరియా, డీఆర్డిఓ శ్రీధర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, బీసీడీవో అనిల్ ప్రకాష్, డీఈవో జనార్దన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ను అవమానించిన అదికారులు

**-ప్రొఫెసర్ జయశంకర్ ఫోటో లేకుండానే బడి బాట - ప్రభుత్వం ఆదర్శంగా తీసుకున్న, స్తానిక అధికారుల నిర్లక్ష్యం**

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం లో ప్రొఫెసర్ జయశంకర్ ఫోటో లేకపోవడం తొ స్తానిక ప్రజలను అచ్చర్యానికి గురి చేసిన సంఘ టన గురువారం రోజు కొడిమ్యాలలో అధికారుల నిర్లక్ష్యం వల్ల జరిగింది. వివరాల్లోకి వెళ్తే తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న బడి బాట కార్యక్రమం కు ప్రొఫెసర్ జయశంకర్ ను ఆదర్శంగా తీసుకుని ఈ కార్యక్రమానికి ఆయన పేరు తొ ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం అని పేరు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా కలెక్టర్, యాస్మీన్ భాష,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇరువురు కలిసి ప్రారంభించి కార్యక్రమం లో పాల్గొన్నారు. ఒక పక్క



విద్యాశాఖ జిల్లా అధికారి, జిల్లా పంచాయతి అధికారితొ పాటు జిల్లా అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమం లో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో,ప్రొఫెసర్ జయశంకర్ ఫోటో లేకుండానే అధికారుల నిర్లక్ష్యం వల్ల కార్యక్రమాన్ని ప్రారంభించి ముగించారు. దీంతో స్తానిక ప్రజలు విద్యావేత్తలు, మేదావులు, ప్రొఫెసర్ జయశంకర్ అభిమానులు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.జిల్లా కలెక్టర్, స్తానిక ఎమ్మెల్యే పాల్గొన్న కార్యక్రమం స్టేజీ పై ఉన్న ప్లెక్సీ లొ కనీసం జయశంకర్ ఫోటో లేకుండా ఎలా కార్యక్రమం నిర్వహిస్తారని స్థానికులు మండి పడుతున్నారు. ఆయన ఫోటో ముందు వరుసలో పెట్టీ కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన అధికారులు, ఈ విధంగా అవమానించడం సరియైన విధానం కాదు అని చర్చించుకుంటున్నారు.తెలంగాణ ఉద్యమ స్పూర్తి ప్రదాత అయిన తెలంగాణ రాష్ట్ర సాధన ప్రదాత ను అవమానించడం అంటే ఇదీ యావత్ తెలంగాణ ను అవమణించినట్టు అవుతుంది. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే సమక్ష్యం లోనే ఈ విధంగా జరుగింది అంటే అధికారుల వ్యవహార శైలి ఏ విధంగా ఉందో అర్ధం అవుతుంది.కావున ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, స్థానికులు కోరుతున్నారు.



## ప్రతి ఉద్యోగి నిర్ధిష్టమైన ఆర్థిక ప్రణాళిక కలిగి ఉండాలి

**- కలెక్టర్ ముజామిల్ ఖాన్...**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా నిర్దిష్ట మైన ఆర్థిక ప్రణాళిక కలిగి ఉండా లని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం ఆర్థిక అక్షరా స్యత అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పాల్గొని మాట్లాడుతూ రిటైర్మెంట్ ప్రణాళిక రూప కల్పన, భీమా వల్ల ఉపయోగాలు, స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులు, ఆర్థిక అంశాల్లో మహిళల పాత్ర వంటి పలు అంశాలను జిల్లా కలెక్టర్ ఉద్యోగులకు వివరించారు. ప్రతి మనిషికి వ్యక్తిగత ఆర్థిక ప్రణాళిక ఉండాలని, పటిష్టమైన ఆర్థిక ప్రణాళిక ఉండటం వల్ల మన జీవనం మెరుగవుతుందని అన్నారు. ప్రతి ఉద్యోగి కాంపౌండింగ్ అంశంపై అవగాహన కలిగి ఉండాలని, భవిష్యత్తు కోసం మనం ఆదా చేసే సొమ్ము మార్కెట్ లో పెట్టుబడిగా పెడితే మంచి రిటర్న్ వస్తాయని, ఎంత సమయం మార్కెట్ లో పెట్టుబడులు పెడితే అంత అధికంగా లాభాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు.స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడులను సెబీ, ఆర్.బి.ఐ సంస్థలు రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తాయని కలెక్టర్ తెలిపారు. రిటైర్మెంట్ సమయానికి మన అవసరాలు, బాధ్యతలు తీరిపోయి, రిటైర్మెంట్ జీవితం సాఫీగా ప్రశాంతంగా గడిపేలా ఆర్థిక ప్రణాళిక ఉండాలని, మన దగ్గర ఉన్న నగదును చాలా ఆలోచనతో సరిగ్గా పెట్టుబడులు పెట్టాలని కలెక్టర్ సూచించారు. ఆర్థికంగా పక్కా ప్రణాళికలు రూపొందించు కున్నప్పటికి జీవితంలో ఆపదలు ఏ సమయంలో నైనా రావచ్చని, అటువంటి సమయంలో మన కుటుంబం నిలదొక్కు కునేందుకు ప్రతి ఉద్యోగి తప్పని సరిగా జీవిత భీమా, కుటుంబానికి ఆరోగ్య బీమా కలిగి ఉండాలని, మనం కట్టే భీమా పూర్తి వివరాలు మనకు తెలిసి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం ఎల్.ఐ.సి, ఎస్.బి.ఐ లైఫ్, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ మ్యూచువల్ ఫండ్స్, ఎస్.బి.ఐ బ్యాంకు నుంచి వచ్చిన ఆర్థిక నిపుణులు వివిధ పాలసీలను వివరించారు.ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మరమ్మత్తు పనుల పరిశీలన

**- క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సూర్య కోనరావుపేట**

అమ్మ ఆదర్శ పాఠశాలల కింద చేపట్టిన మరమ్మత్తు పనులను కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. కోనరావుపేట మండలం కొలనూర్ లోని జడ్పీ ఉన్నత పాఠశాల లో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద చేపట్టిన మరమ్మత్తు పనులను అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. స్కూల్ లో విద్యార్థుల సంఖ్య ఎంత? బడి బాటలో కొత్తగా ఎన్ని ప్రవేశాలు జరిగాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోనరావుపేట లోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఏర్పాటు చేసిన నల్లాలు, ఇతర పనులను పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. అక్కడి నుంచి ధర్మారం రాంనగర్ లోని పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను పరిశీలించారు.

**- మిషన్ భగీరథ నీటి సరఫరా పై ఆరా!**

మిషన్ భగీరథ ఇంటింటి సర్వే కొనసాగుతుండగా, ధర్మారంలో సిబ్బంది చేస్తున్న సర్వేను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో ఎన్ని నల్లా కనెక్షన్లు ఉన్నాయి? ఇప్పటిదాకా ఎన్ని పూర్తి అయ్యాయ్యని అడిగి తెలుసుకున్నారు. ఆ వివరాలు ఎలా నమోదు చేస్తున్నారో పరిశీలించారు. మిషన్ భగీరథ నీటి సరఫరాపై కలెక్టర్ స్థానిక మహిళలతో మాట్లాడి, రోజు ఎన్ని గంటలు నీళ్ళు వస్తున్నాయో వివరాలు సేకరించారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఉమారాణి, డీఈఓ రమేష్ కుమార్, ఇరిగేషన్ ఈఈ అమరేందర్ రెడ్డి, ఎంపీడీఓ శశికళ తదితరులు పాల్గొన్నారు.



# పాఠ్యపుస్తకాలు, యూనిఫాముల పంపిణీ పూర్తి

**సూర్య, హుజురాబాద్**



2024-2025 విద్యా సంవత్సరానికి గాను హుజురాబాద్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందించే పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేసే కార్యక్రమం గురువారం వరకు పూర్తయింది. ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద పిల్లలకు ప్రతి ఏడాది ప్రభుత్వం పాఠ్యపుస్తకాలను, యూనిఫాములను ఉచితంగా అందిస్తుంది. అదే విధంగా ఈ విద్యా సంవత్సరం కూడా రెండింటిని పంపిణీ చేసింది. హుజురాబాద్ మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలు 13, ప్రాథమికోన్నత పాఠశాలలు 7, ప్రాథమిక పాఠశాలలు 32 ఉన్నాయి. మొత్తం 52 పాఠశాలలు. వీటికి తోడు నాలుగు గురుకులాలు కలిపి 56 పాఠశాలలు ఉన్నాయి. ఈ మొత్తం పాఠశాలల్లో బాల, బాలికలు 2189 మంది కలరు. ఒక ఉర్దూ మీడియం పాఠశాల కూడా ఇందులో ఉంది. కాగా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఉచితంగా అందించే పాఠ్య పుస్తకాలను, పాఠశాలలను పున: ప్రారంభించే రోజైనా బుధవారం హుజురాబాద్ మండలంలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ కార్యక్రమం హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా అధికారులు ప్రారంభించారు. మొదటి రోజున పాఠ్యపుస్తకాల పంపిణీ పూర్తి కాకపోవడంతో గురువారం చెల్పూర్ లో ఎంపీపీ ఇరుమల్ల రాణి, కాట్రపల్లిలో ఎంపీటీసీ సభ్యురాలు రావుల అనిత, తుమ్మనపల్లిలో ఎంపీటీసీ రాజేశ్వరరావు, వివిధ గ్రామాలలో ఆయా ఎంపీటీసీలు, ప్రధానోపాధ్యాయులు పిల్లలకి అందించారు. కాగా ఇప్పటి వరకు మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే 2189 మంది పిల్లలకు ఒక జత యూనిఫామ్ లను అందించారు. ఒకటి నుండి 8వ తరగతి చదివే పిల్లలకు 22,583 పాఠ్యపుస్తకాలను అందించారు. ఇందులో ఉర్దూ మీడియం పుస్తకాలు 230 సైతం వారికి అందించారు.

**పంపిణీ పూర్తి.... ఎంఈవో**

హుజురాబాద్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు బుధ, గురువారాల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల పంపిణి అందరి సహకారంతో పూర్తి చేసినట్లు హుజురాబాద్ ఎంఈవో కేతిరి వెంకట నరసింహారెడ్డి తెలిపారు.

## ఎన్నికల్లో గెలుపొందిన సంఘాలకు గుర్తింపు పత్రం ఇవ్వండి

**-సింగరేణి కార్మికులకు వడ్డీ లేని రుణం**

**-ఏఐటియుసి నేత వాసిరెడ్డి సీతారామయ్య**

**సూర్య-గోదావరిఖని**



సింగరేణి లో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరిగి ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం ఇప్పటి వరకు గెలిచిన కార్మిక సంఘాల కు గుర్తింపు పత్రం ఇవ్వలేదని, వెంటనే గుర్తింపు పత్రం ఇచ్చి కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసే స్ట్రక్చర్, జేసిసి సమావేశాలు నిర్వహించాలని ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. గురువారం ఇక్కడి సింగరేణి సంస్థకు చెందిన జిడికె-1 వ బొగ్గు గనిలో జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన కార్మిక సంఘాలకు గుర్తింపు పత్రం ఇవ్వడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారంటూ ఆయన ప్రశ్నించారు. గుర్తింపు పత్రం ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ జోక్యం తో అడ్డుకుటుందని ఆయన ఆరోపించారు. గెలిచిన సంఘాల కు గుర్తింపు పత్రం ఇవ్వకపోవడం వల్ల కార్మికుల సమస్యలను చర్చించేందుకు జరిగే స్ట్రక్చర్, జేసిసి సమావేశాలు జరుగడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి లో గత ప్రభుత్వం, గుర్తింపు సంఘం తప్పుడు నిర్ణయాల వల్ల కార్మికులు చాలా నష్టపోయారని, కొత్త గనులు తీసుకరాకపోవడంతో సంస్థ అభివృద్ధి వెనుకబడిందని అన్నారు. సింగరేణి లో గతంలో జరిగిన విధానాలను వ్యతిరేకిస్తూ మొన్న జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి ని కార్మికులు గెలిపించుకున్నారని, ఏఐటియుసి కార్మిక సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తో గాని, యాజమాన్యం తో గాని పోరాటాలు చేసి సాధిస్తామని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ జోక్యాన్ని విడనాడి గుర్తింపు పత్రం ఇవ్వాలని సీతారామయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి కి దాదాపు ముప్పై వేల కోట్ల రూపాయలు రావాల్సిన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని, కొత్త గనులు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి లో కొత్త గనులు ప్రైవేటు వారికి ఇవ్వకుండా కంపెనికి ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి లో ప్రస్తుతం ఉన్న యంత్రాలు అన్ని చెడిపోయాయని, దీని వల్ల కార్మికులు బొగ్గు ఉత్పత్తిలో ప్రమాదాలకు గురవుతున్నారని వెంటనే కొత్త యంత్రాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి లో అలవెన్సుల పై ఆదాయ పన్ను ను అధికారులకు చెల్లిస్తున్నారని, దీంతో ఇప్పటికే 35 సంవత్సరాలు దాటి 40 సంవత్సరాలు గల డిపెండెంట్ లు దాదాపు 600 పైగా ఉన్నారని వారందరికీ సింగరేణి లో ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. అదేవిధంగా సింగరేణి కార్మికులకు స్వంత ఇంటి పథకం కింద 250 గజాల స్థలాన్ని ఇచ్చి, 25 లక్షలు వడ్డీ లేని రుణం మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేయడంతో వడ్డీ లేని రుణాన్ని సైతం యాజమాన్యం అందించేందుకు సర్క్యులర్ జారీ చేసిందని వివరించారు. కార్మికుల సమస్యల పై ఏఐటియుసి నిరంతరం పోరాటాలు చేస్తుందని, కార్మికుల హక్కులు సదుపాయాల కల్పనకు రాజీలేని పోరాటం చేస్తుందని సీతారామయ్య స్పష్టం చేశారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు ఎల్లా, బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోషం, ఎల్.ప్రకాశ్, సంకె అశోక్, రంగు శ్రీనివాస్, మహేందర్, సిర్ర మల్లికార్జున్, మానాల శ్రీనివాస్, ఉప్పులేటి తిరుపతి, నేరెళ్ళ తిరుపతి, పి.రమేష్ గౌడ్, ఆకునూరి శంకరయ్య, తాని రాజబాబు, వొన్నాల లక్ష్మి నారాయణ, బండారి శ్రీనివాస్, ఏ.వి.ఎస్ ప్రకాశ్, చెప్యాల మహేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాల పై విద్యాశాఖ అధికారుల కొరడా

**- చర్యలు తీసుకోవాలంటూ ఏబీవీపీ నాయకుల ఆందోళన**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నారాయణ పాఠశాలపై విద్యాశాఖ అధికారులు కొరడా ఝులిపించారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ అమ్మడంతో చర్యలు తీసుకున్నారు. పాఠశాలలో యూనిఫామ్స్, పుస్తకాలు ఉన్న గదిని గురువారం సీజ్ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని నారాయణ పాఠశా లలో పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అమ్ముతున్నారంటూ ఏబీవీపీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు యూనిఫామ్స్ విక్రయించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పుస్తకాలు ఉన్న గది తాళం తీయాలని అక్కడే భీష్మించుకుని కూర్చున్నారు. దాదాపు మూడు గంటలకు పైగా నిరసన చేపట్టారు. విషయం తెలుసుకొని కవరేజికి వెళ్లిన మీడియా ప్రతినిధులపై పాఠశాల స్టాఫ్ దురుసుగా, వ్యవహరించడమే కాకుండా పాఠశాల గేట్ కి తాళం వేసి బంధించారు. తదనంతరం విద్యాశాఖ సంబంధిత అధికారి, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. డీఈవో, ఎంఈఓ లకు ఫిర్యాదు చేసినా గది తెరవకపోవడంతో, చివరకు స్వయంగా జిల్లా కలెక్టర్ కి చెరవాణిలో ఏబీవీపీ నాయకులు సమాచారాన్ని అందించారు. దీంతో పాఠశాల యాజమాన్యం చేసేదేమీ లేక గదిని తెరిపించారు. ఆ గదిలో భారీగా పాఠ్య పుస్తకాలు, డైరీలు, యూనిఫామ్స్ బయటపడడంతో విద్యాశాఖ అధికారి సమక్షంలో ఆ గదిని సీజ్ చేశారు.

**-చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు**

సిరిసిల్ల పట్టణంలోని నారాయణ పాఠశాల యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. గత సంవత్సరం కూడా పాఠశాలకు అనుమతి రాకుండానే యాజమాన్యం తరగతులు ప్రారంభించారు. అప్పుడు కూడా పలువురి ఫిర్యాదుతో విద్యాశాఖ అధికారులు పాఠశాల సీజ్ చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈసారైనా పాఠశాలపై చర్యలు తీసుకుంటారా అన్నది వేచి చూడవలసి ఉంది.

## రైతులు విత్తనాలు కొన్నప్పుడు రశీదు తీసుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష**

**సూర్య జూలపల్లి**

విత్తనాలు కొనేటప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష రైతులకు సూచించారు.గురువారం మండలంలోగల అన్ని విత్తన దుకాణాలను వ్యవసాయ పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనేముందు జాగ్రత్తగా పరిశీలించి, నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని విత్తనాలు కొనేటప్పుడు రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు.అదేవిధంగా విత్తన ప్యాకెట్లపై ఉన్న వివరాలను, తయారీ,గడువు తేదీలను తప్పనిసరి చూడాలని సూచించారు. గుర్తు తెలియని, లైసెన్సులు లేని వ్యక్తుల వద్ద విత్తనాలు కొని నష్టపోవద్దని ఆదికృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనాలని,ఎవరైన దళారులు విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే మండల వ్యవసాయ,పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.విత్తన డీలర్లు కచ్చితంగా రైతులకి రశీదు ఇవ్వాలని,స్టాక్ బోర్డ్,స్టాక్ రిజిస్టరులలో స్టాక్ వివరాలు విధిగా నిర్వహించాలని సూచించారు.నిబంధనలు పాటించని డీలర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎస్సై ఎన్. శ్రీధర్, ఏఈఓ శ్రీవాణి, కానిస్టేబుల్ ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నివారణకు చర్యలు..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



క్షయ వ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తెలిపారు. జులై 1 నుంచి క్షయ వ్యాధి నివారణకు గ్రామాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. వయోజనులకు క్షయ వ్యాధి నివారణ కోసం టీకా కార్యక్రమం చేపట్టామని, ఇందు కోసం హెడ్ కౌంట్ సర్వే చేసి లబ్ధిదారులను గుర్తించాలని అదనపు కలెక్టర్ అన్నారు. జిల్లా వైద్య అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కె. వి. సుధాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, సిఐఓ కె.నరెందర్, ఐఆర్ఎస్ కన్వీనర్ రాజగోపాల్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**- ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య - మండల ప్రత్యేక అధికారి**

**సూర్య జూలపల్లి**

జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం మండల ప్రత్యేక అధికారి రంగారెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న మిషన్ భగీరథ సర్వే,మిషన్ భగీరథ నూతన పైపులైన్ పనులు పరిశీలించారు. అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.బడి బాట కార్యక్రమంలో భాగంగా బాలికల ఉన్నత పాఠశాల ను సందర్శించి నూతనంగా అడ్మిషన్ తీసుకున్న బాల బాలికలకు అభినందనలు తెలిపారు.మధ్యాహ్నం భోజనం పరిశీలించి విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సువిశాల,ఉపాధ్యాయులు,పంచాయతీ కార్యదర్శి లచ్చయ్య,కారోబార్ పురుషోత్తం పాల్గొన్నారు.

## పనికి తగ్గ వేతనం చెల్లించాలని ఆశ వర్కర్ల ధర్నా

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఆశాలకు నష్టం కలిగించే ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఆశలకు పని భారం తగ్గించి జాబ్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు.అనేక సంవత్సరాలుగా ఆరోగ్య కార్యకర్తలుగా పనిచేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం,అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఆశాలకు నష్టం కలిగించే విధంగా ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని,ఆశాలకు 18 వేల రూపాయల వేతనం అమలు చేయాలని,పని భారం తగ్గించి జాబ్ చాట్ ను,పెండింగు బకాయిలను, ప్రమాద బీమా సౌకర్యం కల్పించి హెల్త్ కార్డులు అందించాలని తదితర డిమాండ్లతో గురువారం సిఐటియు ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం గేటు ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్ రావు ధర్నా చేస్తున్న ఆశా వర్కర్ల వద్దకు వచ్చి జిల్లాలో స్థానికంగా తన పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని మిగతా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 33 సంవత్సరాలు మైదాన ప్రాంతంలో గత 19 సంవత్సరాల నుండి పని చేస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారని ప్రారంభం నుంచి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్ పొందరని,రిజిస్టర్లు రాయడం, సర్వేలు చేయడం,ఆన్లైన్ పని చేయడం,బిపి, షుగర్,థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తించి ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందిస్తు,తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నారని వీటితోపాటు గర్భిణి, బాలింతలకు, చిన్నపిల్లలకు,ప్రజలకు వివిధ రకాల సేవలందించడం జరుగుతుందని కరోనా మహమ్మారి కాలంలో కరోనాను నియంత్రించడం లో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లకు అవార్డులను కూడా ప్రకటించిందని అన్ని పనులను నిర్వహిస్తూ ఇంత సీనియారిటీ ఉన్న ఆశ వర్కర్లకు కొత్తగా ఎగ్జామ్స్ నిర్వహించి కొత్తగా ఆశాల జ్ఞాపకశక్తిని మళ్ళీ నిరూపించుకోవాలని చెప్పడం సమంజసం కాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరీక్షల నిర్వహణ ఆలోచనను వెంటనే విరమించుకోవాలని ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అన్నింటిని వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎలిగేటి రాజశేఖర్, అన్నల్దాస్ గణేష్,గురజాల శ్రీధర్,ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జయశీల,గౌరవ అధ్యక్షురాలు భారతి,కస్తూరి,చంద్రకళ,గాయత్రి, రాణి,లత తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో ప్రాణదాతలుగా నిలుస్తున్న కరీంనగర్ యువకులు

**- రక్తదానంతో తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తున్న కరీంనగర్ యువకుడు కుమార్**
**- నేడే ప్రపంచ రక్తదాతల దినోత్సవం**

02 సూర్య కరీంనగర్ టౌన్

ప్రపంచంలోనే డబ్బు కంటే అత్యంత విలువైన సహాయం రక్తదానం మాత్రమే ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందించే రక్తదాతలు ప్రాణదాతలతో సమానం. ప్రపంచవ్యాప్తంగా సకాలంలో రక్తం ఉండకపోవడంతో ఎంతోమంది ప్రాణాలను కోల్పోవడం జరుగుతుంది. రక్తదాన ఆవశ్యకతను మరింతగా సమాజంలో తెలియజేయాల్సిన బాధ్యత ఉంది రక్తదానం చేస్తే బలహీన పడతామని అపోహలు ఇప్పటికీ నేటి సమాజంలో ఉండడం జరిగింది. ఆ అపోహలని తొలగించి రక్తదానం చేసే దిశగా ముందుకు నడిపించాలి. అప్పుడే ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడగలుగుతాం. కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన గాలి పెల్లి కుమార్ ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందించాలని మంచి ఉద్దేశంతో 2008వ సంవత్సరంలో కరీంనగర్ రక్తదాతల సమూహాన్ని ఏర్పాటు చేసి ఇప్పటివరకు 6 వేల మందికి పైగా సకాలంలో రక్తాన్ని



అందజేసి ప్రాణదాతగా నిలిచాడు తాను వ్యక్తిగతంగా 49 సార్లు రక్తదానం చేయడమే కాకుండా యువతలో విద్యార్థులలో రక్తదానం పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ నిరంతరం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి కావలసిన రక్తాన్ని అందజేస్తూ నేటి సమాజానికి స్ఫూర్తిగా నిలిచాడు.

3 వేలకు పైగా రక్తదాతలతో సామాజిక మాధ్యమాల ద్వారా సమూహాన్ని ఏర్పాటు చేసి ఎవ్వరు ఫోన్ చేసినా వారికి కావాల్సిన రక్తాన్ని అందజేయడానికి నిరంతరం కృషి చేయడం జరుగుతుంది. వీరి కృషిని గుర్తించిన మెగాస్టార్ చిరంజీవి ‌‌జాతీయస్థాయి పురస్కారాలు క్లబ్,తలసేమి యా పురస్కారాలు సైతం అందుకోవడం తలసేమియా చిన్నారులకు బాసటగా నిలిచినారు.

**ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు..**

తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు సకాలంలో రక్తాన్ని అందజేసే ఉద్దేశంతో కరీంనగర్ రక్తదాతల సమూహం రక్తాన్ని సేకరించి చిన్నారుల ప్రాణాలను కాపాడడం జరిగింది.మీరు చేసిన కృషిని గుర్తించి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు కావడం జరిగింది.దేశంలోనే ఏ సంస్థ కూడా సంవత్సర కాలంలో కల సేమియా చిన్నారుల కోసం ఎన్ని యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరగలేదని మీరు చేసిన సేవలను దేశవ్యాప్త గుర్తింపును ఇవ్వడం జరిగింది.

## బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి - డి.ఎస్.పి. ఉమామహేశ్వరరావు

సూర్య మెట్‌పల్లి



బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని మెట్‌పల్లి డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు అన్నారు .గురువారం డివిజన్ కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ ముస్లీం మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.గత కొన్ని సంవత్సరాలుగా కోరుట్ల నియోజకవర్గంలో ఎలాంటి మత పరమైన అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా చూసుకుంటున్న మత పెద్దలు అదేవిధానాన్ని కొనసాగిస్తూ బక్రీద్ పండుగను ప్రశాంతతకు భంగం కలుగకుండా జరుపుకోవాలని సూచించారు.అన్ని వర్గాల ప్రజలు,ప్రజాప్రతినిధులు,పోలీసులకు సహకరించాలన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులను కోసిన అక్రమంగా రవాణా చేసిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో సీఐ నవీన్, కోరుట్ల ఎస్సై కిరణ్ కుమార్, నియోజకవర్గ ముస్లీం మత పెద్దలు, పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ మైనార్టీ సెల్ కార్యదర్శి, డివిజన్ అధ్యక్షుల నియామకం

సూర్య కరీంనగర్ టౌన్

నగర కాంగ్రెస్ మైనార్టీ సెల్ కార్యద ర్శిగా మహమ్మద్ అత్తి సోహెల్, 4వ డివిజన్ అధ్యక్షులుగా ఎస్. కె .ఉ స్మాన్ పాషా, 52వ డివిజన్ అధ్యక్షు లుగా ఎండి ఖాజ ఖలీల్ ఉద్దీన్ లను నియమిస్తూ నగర కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు అహ్మద్ అలీ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన వారు మాట్లాడుతూ నియామకానికి సహకరించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణకి, నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ ఏ మోసిన్ కి, మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ కి, నాయకులు హాజీ, ఇమ్రాన్, వసీం, సలీం, షాబాద్ లకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన వెంకట సాయి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీం నగర్ పార్లమెంట్ సభ్యులు , కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా గురు వారం రోజున పదవి బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో బిజెపి నాయకులు వెంకట సాయి ఢిల్లీలోనీ హెూం మంత్రి త్వ శాఖ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకట సాయి మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రాజకీ య ప్రస్థానం బిజెపి కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమన్నారు. పార్టీ సిద్ధాంతాన్ని కట్టుబడి సామాన్య కార్యకర్త నుండి కేంద్రమంత్రి స్థాయి వరకు బండి సంజయ్ కుమార్ రాణించడం సంతోషంగా ఉందన్నారు.

## ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 60 మంది మైనర్లు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్‌లో బుధవారంనాడు నిర్వ హించిన వాహన తనిఖీల్లో దాదాపు 60 మంది మైనర్లు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ పట్టుబడ్డారని టౌన్ ఏసీపీ నరేందర్ తెలిపారు. పట్టుబడిన మైనర్లనుండి వాహనాలు స్వాధీన పరుచుకున్నామని గురువారం నాడు వారి తల్లిదండ్రులని పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించామని తెలిపారు. మైనర్లు ట్రాఫిక్ నియమాలపై సరైన అవగాహ నా లేకుండా డ్రైవింగ్ చేయడం కలిగే అనర్ధాలను వారికి వివరించా మన్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారిగురించి ఉదహరించారు. పట్టుబడ్డ వాహనాలకు జరిమానాలు విధించి విడిచిపెడుతు న్నామని , మరొక సారి పట్టుబడితే మైనర్లకు వాహనాలిచ్చే యజమానులపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ తో పాటు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఖరీముల్లా ఖాన్ , స్వామి , ఎస్సైలు ఇషాక్, శనిగల శ్రీకాంత్ లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కల్సిన కోలిండియా చైర్మన్, డైరెక్టర్లు

సూర్య, సెంటినరీ కాలనీ

భారతదేశ బొగ్గు గనుల శాఖ కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ని కోలిండియా చైర్మన్ పి.ఎం.ప్రసాద్, డైరెక్టర్ డా.బి.వీరారెడ్డి లు గురువారం మర్యాద పూర్వకంగా కల్సి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఇటీవల నూతనంగా బొగ్గు గనుల శాఖ మంత్రి గా కిషన్ రెడ్డి ని నియమించగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బొగ్గు గనుల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## విద్యాసంస్థల వాహనాలకు ఫిట్ నెస్ తప్పనిసరి

**- జిల్లా రవాణా శాఖ అధికారి వంశీ ధర్**

సూర్య జగిత్యాల



విద్యాసంస్థల యాజమాన్యాలు తమ స్కూల్ వాహనాలకు ఫిట్ నెస్ తప్పనిసరిగా కలిగి ఉండా లని జిల్లా రవాణా శాఖ అధికారి వంశీ ధర్ అన్నారు. జగిత్యాలలో గురువారం ఎన్ఫోర్స్మెంట్ టీం తో వాహనాల తనిఖీలు చేపట్టారు. నిబంధనలు పాటించని 3 స్కూల్ బస్సులు, 7 ఇతర వాహనాలు సీజ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 464 స్కూల్ బస్సులు ఉన్నాయని ఇందులో 300 వరకు వాహనాలు ఫిటినెస్ కలిగి ఉన్నాయన్నారు. మిగతా వాహనాలకు కూడా తప్పనిసరిగా ఫిటినెస్ చేపించాలని, అప్పటి వరకు అట్టి వాహనాలు రోడ్లపై తిప్పడం కాని, పిల్లల్ని ఎక్కించడం కాని చేయరాదన్నారు. జిల్లాలో ఎన్ఫోర్స్మెంట్ టీం తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, వాహన యజమానులు నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు

## టీ హబ్ డయాగ్నోస్టిక్ సెంటర్లో 112 రకాల పరీక్షలు ఉచితం

**- జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్**

సూర్య జగిత్యాల



జిల్లాలోని టీ హబ్ తెలంగాణ డయాగ్నొస్టిక్ సెంటర్లో 112 రకాల పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ తెలిపారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్ లో 112 రకాల సేవలు పూర్తిగా ఉచితమని పరీక్షలు అవసరమైనప్పుడు జిల్లా ప్రజలందరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇందులో అవసరమైన పరీక్షల నిమిత్తము వారి సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గాని పట్టణ ఆరోగ్య కేంద్రాలలో గాని, బస్తీ దవాఖానలో వెళ్లినచో, రక్త నమూనాలను అక్కడ సిబ్బంది సేకరించి జిల్లా కేంద్రంలోని టీ హబ్ సెంటర్ కి పంపించి పరీక్షలు చేయించి, 24 గంటల్లోపుగా ఫలితాలను సంబంధించిన వ్యక్తి సెల్ ఫోన్ కు పంపడం జరుగుతుందని వివరించారు.ఈ పరీక్షలు అత్యంత నాన్యమైనవని, ప్రభుత్వం సమకూర్చిన అత్యంత ఖరీదైన, నాణ్యమైన యంత్రాలచే జారీ చేస్తారన్నారు. అవసరమైనచో వారి రిపోర్ట్ లను సంబంధిత ఆరోగ్య కేంద్రంలోకి వెళ్లి ప్రింట్ కాపీ పొందవచ్చు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సమీయొద్దీన్, డాక్టర్ పూర్ణచందర్, డాక్టర్ సౌజన్య, జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా అధికారి స్వామి, డెమో తులసి రమణ, జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి సత్యనారాయణ, భూమేశ్వర్ సాగర్ రావు, వంశీకృష్ణ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యలో ప్రతిభ చాటాలి

**-జిఎంలు సుధీర్ కుమార్ ఝా, సుధాకరరావు, వెంకటేశ్వర్లు**

సూర్య, సెంటినరీ కాలనీ

విద్యార్థులు విద్యలో ప్రతిభ చాటాలని ఆర్ఎఫ్ సిఎల్ సీజీఎం సుధీర్ కుమార్ ఝా, ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు, ఏపీఎ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని జేఎన్టీయూ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా ఆర్ఎఫ్ సిఎల్ సిజిఎం సుధీర్ కుమార్ ఝా, ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు, ఏపీఎ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ క్రమశిక్షణ, అంకిత భావంతో కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# విద్యార్థులకు చదువుతో పాటు సంస్కృతి సంప్రదాయాలు నేర్పించాలి...

- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్...



**సూర్య మెట్‌పల్లి:-**
విద్యార్థులకు చదువుతో పాటు సంస్కృతి సంప్రదాయాలు నేర్పించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. గురువారం ప్రభుత్వం చేపట్టిన ప్రో..జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాంబాబు తో కలిసి విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లి తండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. ప్రతి నెల పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి విద్యార్థుల ప్రవర్తనను తల్లి తండ్రులకు తెలియజేయాలన్నారు. అడిషనల్ కలెక్టర్ రాంబాబు మాట్లాడుతూ. ప్రస్తుతం ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని.నాణ్యమైన విద్యను అందిస్తుందని తల్లితండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని సూచించారు. అనంతరం చేతితో తయారు చేసిన కుట్లు, అల్లికల ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ, మెప్మా ఈఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మోహన్, ఎంపిడిఓ రామకృష్ణ, ప్రిన్సిపాల్ కనకతార, కౌన్సిలర్ లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోగులకు మందులు అందుబాటులో ఉండేలా చూడాలి

- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



**సూర్య మెట్‌పల్లి:-**
ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. గురువారం ఆయన పట్టణంలోని సామాజిక ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రతి వార్డు కు వెళ్లి రోగుల తో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లో మందులు అందుబాటులో ఉండడం లేదని తన దృష్టికి వచ్చిందని ప్రయివేట్ లో వైద్యం చేయించుకోలేక ప్రభుత్వ ఆసుపత్రి కి వస్తారని రోగులకు మందులు అందుబాటులో ఉండకపోవడం ఏంటని వైద్యులను ప్రశ్నించారు. మెడికల్ ఆఫీసర్ తో మాట్లాడి మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



**సూర్య ధర్మపురి:**
మండలంలోని నేరెళ్ల గ్రామంలో మున్నురుకాపు సంఘం ఆధ్వర్యంలో బోనాల పండగ ఘనంగా జరుపుకున్నారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవతలైన పోచమ్మ తల్లి, లక్ష్మి దేవతలకు మహిళలు సంఘ సభ్యులు బోనాలు సమర్పించారు. ఈ సంధర్భంగా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు న్యాయవాది జాజాల రమేష్ మాట్లాడుతూ ప్రతీయేడు వేసంగి పంటలు కోయగానే కొత్త ధాన్యంతో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. గ్రామ దేవతలను కొలిస్తే పాడి పంటలు చల్లగా ఉంటాయని రైతుల ప్రగాఢ విశ్వాసం అన్నారు. వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని అమ్మవార్లకు బోనాల నైవేద్యాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జాజాల శంకర్, సంఘ ఉపాధ్యక్షులు పాదం చంద్రయ్య, సభ్యులు జంగిలి తిరుపతి, కరువత్తుల నాగరాజు. జాజాల రవి, చీపిరిశెట్టి శంకర్, పాదం శంకర్, మీనయ్య, రాజన్న, గంగన్న, గనే బక్కన్న, పన్నాల ఇందన్న, ఎనుముల పోషన్న, రైతులు పాల్గొన్నారు

## గ్రామ దేవతలకు ఘనంగా బోనాల ఉత్సవాలు



**సూర్య,రాయికల్**
మండలంలోని ఆలూరు, భూపతి పూర్, రామాజీపేట గ్రామంలో గ్రామ దేవతలకు ఘనంగా బోనాల మహో త్సవం నిర్వహిం చారు ఈ సందర్భంగా గ్రామం లో గ్రామ దేవతలకు పెద్ద ఎత్తున మహిళలు తరలి వచ్చి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల నాయకులు భాస్కర్ రావు,మెక్కొంద రామ్ రెడ్డి,లాల్చవల రాజన్న యాదవ్,సురేందర్ రెడ్డి,రాజారెడ్డి, ఆయాగ్రామల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బిఈడి చేసిన వారికి అవకాశం ఇవ్వాలి

- ఎమ్మెల్సీకి ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక నాయకుల వినతి

**సూర్య జగిత్యాల**
రాష్ట్రంలో పిఎస్ హెచ్ఎం పదోన్న తులలో బిఇడి చేసిన వారిని కూడా పరిగణనలోకి తీసుకుని పదోన్నతులు కల్పించాలని జగిత్యాల జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పట్టభద్రుల శాసన మండలి సభ్యులు టి జీవన్ రెడ్డికి గురువారం జగిత్యాల ఇందిరా భవన్ లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు టి జీవన్ రెడ్డి వెంటనే స్పందించి ముఖ్యమంత్రి విద్య శాఖ ఉన్నతాధికారులకు సమస్య పరిష్కారం కొరకు కోరారు. ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం, పీఎస్ హెచ్ఎం పోస్టుల ప్రమోషన్ కోసం బీఈడీతో ఎస్జీటీగా నియామకమైన వారు పూర్తిగా అర్హులని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఇటీవల విడుదల చేసిన బదిలీలు, ప్రమోషన్ షెడ్యూల్ లో జూన్ 3న ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక నాయకులు యాళ్ల అమర్ నాథ్ రెడ్డి,తూంగురి సురేష్,మచ్చ శంకర్,బోగ రమేష్,గంగాధరి మహేష్,గొల్లపల్లి మహేష్ గౌడ్,బోనగిరి దేవయ్య,యెన్నం రాం రెడ్డి,దూమల శంకర్ బాబు,బోయినపల్లి ఆనందరావు,గుర్రం శ్రీనివాస్ గౌడ్,బైరం హరికిరణ్,బోయినపల్లి ప్రసాద్ రావు,రాంచంద్రం,నరేందర్, ఓడ్నల రాజశేఖర్, అయిల్నేని నరేందర్ రావు,నరుకుల నర్సయ్య,మ్యాన పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడికి సన్మానం...



**సూర్య మెట్‌పల్లి టౌన్:-**
మెట్‌పల్లి పట్టణంలోని గోల్ హనుమాన్ మున్నూరు కాపు పటేల్ సంఘానికి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బురుగు గంగారెడ్డి ని ఇబ్రహీంపట్నం మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ప్రముఖ న్యాయ వాది కోటగిరి వెంకటస్వామి మరియు కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు అందే మారుతి బాపూజీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపు పటేల్ సంఘ అభివృద్ధి కోసం నిర్విరామంగా కృషిచేసి సంఘ మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కోటగిరి చైతన్య నమూళ్ళ రాజేందర్, పాల్గొన్నారు



## అనంతపద్మనాభ స్వామి ఆలయంలో జువ్వాడి ప్రత్యేక పూజలు

**సూర్య- కోరుట్ల**
అయిలాపూర్ గ్రామంలో అనంత పద్మనాభ స్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణ%శీ% అంగరంగ వైభోగంగా గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యం లో నిర్వహించగా ఈ కళ్యనంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఆయన వెంటకోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమండ్ల సత్యనారాయణ గౌడ్, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, గౌడ సంఘ నాయకులు, సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులుచదువుతోపాటు సంస్కారం కూడా అలవరచుకోవాలి

- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**సూర్య -కోరుట్ల**
విద్యార్థులు చదువుతోపాటు సంస్కారం, విజ్ఞానం పెంచుకోవడంకూడా అలవర్చు కోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. గురువారం కోరుట్ల లో విలీన గ్రామమైన ఎకిన్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడి బాట కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు తో కలిసి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో అన్ని రకాల మౌలిక సదు పాయాలు ప్రభుత్వం కల్పించినదని ఇట్టి అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలకు వారి పిల్లలను పంపకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి వారికి విద్యా బుద్ధులు నేర్పించాలన్నారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రు లలో 20 నుండి 30 శాతం వరకే డెలివరీలు అయ్యేవని ప్రస్తుతం అవి 75% వరకు జరుగుతున్నాయని అలాగే ప్రభుత్వ పాఠశాలలో కూడా ఉత్తీర్ణత శాతం 90 శాతానికి చేరిందని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు అందిస్తున్నారని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు .ఎట్టి పరిస్థితులలో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయించకుండా ప్రభుత్వ పాఠశాలలోనే వారి పిల్లలనుచేర్పించి నాణ్యమైన విద్యను తమ పిల్లలకు అందే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపించే విధంగా ప్రతి రెండు నెలలకోసారి పేరెంట్స్ మీటింగ్ ను ఏర్పాటుచేసి ప్రభుత్వ పాఠశాల లో ఉన్న మౌలిక వసతు లను వివరించాలన్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చాలన్నారు .ప్రతి విద్యార్థి ఒకవిజన్ను ఏర్పరచుకొని స్వయంకృషితో ముందుకు వెళ్లి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు .పదవ తరగతి విద్యార్థులు 10/10 ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. పాఠశాలలో చదివే విద్యార్థు ల చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందన్నారు. ఆర్డిఓ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నతంగా ఎదిగి దేశ భవిష్యత్తుకు పునాదులు వేయాలని విద్యార్థులను కోరారు . అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు ఏక రూప దుస్తులను విద్యా ర్థిని విద్యార్థులకు అందజేశారు. కార్యక్ర మంలో మున్సిపల్ కమిషన ర్ బట్టు తిరుపతి, ఎంపీడీవో రామకృష్ణ ,ఎంపీపీ తోట నారాయణ, కౌన్సిలర్లు బద్ది సుజాత ,పీర్ల సత్యం, జిందం లక్ష్మీనారాయణ, జిల్లా రైతుబంధు మాజీ అధ్య క్షుడు చీటి వెంకట్రావు, దారిశెట్టి రాజేష్ ,బండి భూమయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాశిరెడ్డి మోహన్ రెడ్డి ,ఎంఈఓ గంగుల నారేశం ,ఎం పి ఓ నీరజ, ప్రధానోపాధ్యాయులు మార్గం రాజేంద్ర ప్రసాద్, పాఠశాలల చైర్మన్లు లతీక, ప్రభ, మున్సిపల్ అధికారులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సిబ్బంది ,విద్యార్థుల తల్లిదండ్రులు అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి బడిబాట

**సూర్య జగిత్యాల**
జగిత్యాల పట్టణంలోని అరవింద్ నగర్-2 అంగన్వాడి కేంద్రంలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా అంగన్వాడి టీచర్లు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో ఆటపాటలతో కూడిన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. చిన్నారులపై ఎలాంటి ఒత్తిడి లేకుండా మానసిక, శారీరక అభివృద్ధి కోసం వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తూ వారికి విద్య బోధనను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రీస్కూల్ విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని వివరించారు. తల్లిదండ్రులకు ఎలాంటి ఆర్థిక భారం పడకుండా చిన్నారుల వికాసానికి తోడ్పడే అంగన్వాడీ కేంద్రాలలో తమ చిన్నారులను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు దయావతి, యతీశ్వరి, నీలవేణి, రజిని, కళావతి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

